NDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. HV137

ఆంధ్రజ్యోతి

సంపుటి 17 సంచిక 338 | విజయవాడ, జూన్ 13, 1977 సోమవారం | 6 పేజీలు 30 పైసలు

★★★★ Telephones : 74.12. 14.

ampro | గ్లూకోస్

తింటే దాని శక్తిని పెంచే
ఆంప్రో గ్లూకోస్ బిస్కట్
వింటే దాని నోరూరించే
ఆంప్రో గ్లూకోస్ బిస్కట్
విడమిన్లన్నింటికి మారుపేరే
ఆంప్రో గ్లూకోస్ బిస్కట్

AMPRO FOOD PRODUCTS, Hyderabad

జనరేటింగ్ సెట్లు
1 K V A నుంచి 350 K V A వరకు
డ్లాస్కార్ కొత్తవి రెడీ స్టాకులోనూ ఆర్డర్పైనూ లభించును.
వివరములకు లక్ష్మి ఆటో వర్క్స్,
అపోజిట్ లక్ష్మీటాకీస్
గవర్నరుపేట, విజయవాడ-2
Phone : 62136

శాసనసభల ఎన్నికల తృతీయఘట్టం పోలింగ్‌లో మధ్యాహ్నం వరకు 35 శాతం ఓటింగ్

లోకంతీరు

"ఒకేసారి ఏడు మృదంగాలపై ఒకరు గానం చేశారట!"

"నిజంగా చాలా గొప్పే. నేను ఒక్కసారి నలుగుర్ని వాయించలేకుండావున్నాను!"

స్త్రీని రక్షించబోయి ప్రాణం పోగొట్టుకున్న యువకుడు

హైదరాబాద్, జూన్ 12— మహబూబ్‌నగర్ జిల్లాకోయిల్ కొండ మండలంలోని మామిడ్లి గ్రామంలో వాగులోపల మునిగిపోతున్న స్త్రీని రక్షించబోయి తన ప్రాణాన్నే పోగొట్టుకున్న యువకుని విషాద వృత్తాంతం తెలియవచ్చింది.

గత ఆదివారం నాడు 28 సంవత్సరాల హరిజన యువతి (మామిడ్లి గ్రామం) మంచినీరు తెచ్చుకోడానికి వాగుకి వెళ్ళింది. దురదృష్టవశాత్తు నీరు తోడుతూ వుండగా కాలు జారి వాగులో పడిపోయింది. ఆ దృశ్యం చూసి ఆ యువతి రక్షించడానికి ప్రయత్నించాడు.

ఈలోగా మహ్మద్ మెహబూబ్ (32 సం) అనే ముస్లిం యువకుడు ఆ యువతిని రక్షించడానికి వాగులోకి దూకాడు. వాగులో నీరు లోతుగా వుండటంవల్ల ఆమెను రక్షించలేక పోగా, ఆమెతోపాటు ఆ యువకుడు కూడా నీటిలో మునిగిపోయాడు.

ఆ సమాచారం తెలిసిన గ్రామస్థులు అక్కడికి పరుగెత్తారు. కొద్ది సేపటి తరువాత ఈతలో నైపుణ్యం గలవారి సహాయంతో ఆ యిద్దరి భౌతిక కాయాలను బయటకుతీసి, శవ పంచనామా జరిపిన తరువాత వారి బంధువులకు అప్పగించారు.

ఇండొనీసియా యువతికి ఆసియా సుందరి కిరీటం

మనీలా, జూన్ 11— ఇండొనీసియాకు చెందిన 19 సంవత్సరాల వయస్సుగల ముస్లిం యువతి కుమారి ఎల్రిస్ విన్న ఆసియా సుందరిగా ఎన్నికైంది.

అయిదు అడుగుల ఎడున్నర అంగుళాల ఎత్తున్న ఈ శిల్పకళా విద్యార్థినికి విన్న 4½ గంటల సేపు జరిగిన పోటీలో ఆసియాలో కెల్లా సౌందర్యవతి అయిన స్త్రీగా ఎంపిక చేశారు. ఈ పోటీ ఫిలిప్పీన్స్ గ్రామీణ ప్రాంతంలోగల సుందరమైన హోటల్‌లో జరిగింది.

ఇండియా సుందరి, 22 సంవత్సరాల వయస్సుగల మెరిసీ పెరిడిసొజాకు రన్నరీ అప్ బహుమతి లభించింది.

మేధావితో కాపురం చేయడం కష్టం

(లోకజ్యోతి ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 12 — బొంబాయిలో ఒక స్త్రీ పేర వ్యక్తిని పెళ్ళాడింది. అతనికి పదిలో ఒక మేధావికి వివాహం చేసుకొన్నది. అరువదేళ్ల తర్వాత కోర్టుకు తరిగొచ్చి, నేనాయ అయితే పరవాలేదుగాని, అతనితో కాపురం చేయడం కష్టం అన్నదట.

నెల్లూరు శ్రీపతి శారదాముఖర్జీ ఇక్కడ జరిగిన శ్రీ జగన్మోహన రెడ్డి సన్మానసభలో ఈ విషయం చెబుతూ, ఆమె శ్రీ జగన్మోహన రెడ్డి భార్య సేవలను శ్లాఘించారు.

రైల్వే మంత్రి ప్రమాణస్వీకారం తీరుపై లోక్‌సభలో అభ్యంతరం

న్యూఢిల్లీ, జూన్ 12— పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో విన్న మొదటిరోజున లోక్‌సభలో ప్రతిపక్షపుపొరపాట్లనుత్తిచూపాలని ప్రతిపక్షసభ్యులు చేసిన ప్రయత్నాలు వలించలేదనే చెప్పాలి. అయితే యిటువంటి ఘట్టాలలో యిదివరకు లోక్‌సభలో జరిగిన రభస విన్న జరగలేదు.

కానసనభలను రద్దు చేయడం గురించి రైల్వే మంత్రి శ్రీ దండావతే ప్రమాణ స్వీకారం చేసిన పద్ధతులం గురించి ప్రస్తావించాలని కాంగ్రెసు సభ్యుడు శ్రీ వాయలార్ రవి ఒకటి రెండుసార్లు ప్రయత్నించారు.

ప్రతిపక్ష సభ్యుల అభ్యంతరాలను లెక్కచేయక స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి మంటకు సభా కార్యక్రమావళి ప్రకారం కార్యక్రమాన్ని నడిపారు.

కాని ప్రస్తావించిన అంశాలను గురించి శ్రీ రవి పట్టుబట్టినప్పటికీ ప్రతిపక్ష నాయకుడితోసహా యావత్ కాంగ్రెసు సభ్యులు మౌనంగా కూర్చున్నారు. అయితే యిద్దరు సి.పి.ఐ సభ్యులు శ్రీ బంధన్, శ్రీమతి పార్వతీకృష్ణన్ మరికొన్ని అంశాలు ప్రస్తావించారు.

కానసనభల రద్దు అంశం గురించి ప్రస్తావించబోయిన శ్రీ రవి ప్రయత్నించగా స్పీకర్ "ఇప్పుడు కాదు. మరొకసారి ఆ అంశాన్ని ప్రస్తావించవచ్చు" అని అన్నారు.

పోయిన వేలో జరిగిన తేజ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి సంబంధించిన ఒక ప్రకటనను సభకు సమర్పించడానికి శ్రీ దండావతే లేచినప్పుడు శ్రీమతి పార్వతీకృష్ణన్ ఇతర ప్రమాదాలను గురించి కూడా మంత్రి ప్రకటనను అందజేయాలని కోరారు. అప్పుడు స్పీకర్ "రైల్వే బడ్జెటు మీద మూడు రోజులు చర్చిస్తారు కదా? ఈ ప్రమాదాలను గురించి అప్పుడు మాట్లాడండి" అని అన్నారు.

శ్రీ దండావతే రైల్వే బడ్జెటును ప్రతిపాదించడానికి లేవగానే శ్రీరవి అయన మంత్రి పదవిని స్వీకరిస్తూ చేసిన ప్రమాణస్వీకారం సరియైంది కాదని, అందు చేత అయన మంత్రిగా కొనసాగడం చెల్లదని అన్నారు. ఈ విషయం ఇప్పుడు న్యాయస్థానం పరిశీలనలో వున్నదని, న్యాయస్థానం నిర్ణయం మనం శిరసావహించాలని స్పీకర్ అంటూ, "దీనిని గురించి ఇక్కడ నిర్ణయించేందుకు మనం ఎవరం?" అని అన్నారు.

సభలో సభ్యులు కార్యక్రమాలకు అడ్డు రావడాన్ని నిరోధించడానికి స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి ఒక పద్ధతిని అనుసరిస్తారు. సభ్యుడు లేచి నిల్చుని మాట్లాడుతుంటే అయన తన స్థానంలో లేచి నిల్చుని "నేను నిల్చున్నప్పుడు అందరూ కూర్చోవాలి" అంటూ ఒక కొత్త పద్ధతి ప్రవేశపెట్టారు.

బీహార్ ఘర్షణలపై విచారణకు శ్రీ వి.బి. రాజు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 12 — బీహార్ మొదటిరోజు పోలింగ్‌నాడుజరిగిన దౌర్జన్య సంఘటనలను ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ వి. బి. రాజు విన్న ఖండించారు. ఆ సంఘటనలపై విచారణ జరిపించాలని అయన కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

గత 25 సంవత్సరాలలోను ఎన్నికల సందర్భంగా జరుగుతుంటే దారుణ సంఘటనలు జరగలేదని అయన అన్నారు. ఆ సంఘటనలపై తక్షణం నివేదిక పంపించవలసిందని బీహార్ వి. సి. వి. అయన కోరారు.

"వాగ్దానాలు నెరవేర్చలేకపోతే అధికారంలో కొనసాగబోము"

జనతాపార్టీ నాయకుడు శ్రీ అద్వాని ప్రకటన

మజఫర్‌నగర్, జూన్ 12— తన ఎన్నికల వాగ్దానాలు నెరవేర్చుకోవడానికి జనతా పార్టీ అయితే సంవత్సరాల కాలం అవసరం అని కేంద్ర సమాచార, ప్రసారాల మంత్రి శ్రీ ఎల్. కె. అద్వాని చెప్పారు.

గత రాత్రి ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ అద్వాని, ఆవేదనగా చేయడంలో పార్టీ విఫలమైతే కేంద్రంలో అధికారం నుంచి వైదొలగుతుందని అన్నారు.

అర్థిక పరమైన మార్పులు ఒక్కరోజులో తీసుకురాలేమని, ఇంతకుముందు ప్రభుత్వపు దుష్పరిపాలనవల్ల దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణానికి కొంత కాలం పడుతుందని శ్రీ అద్వాని చెప్పారు.

బీహార్‌లో ఎన్నికల ఘర్షణలలో మొత్తం 18 మంది మృతి

పాట్నా, జూన్ 12 — బీహార్‌లో మొన్న జరిగిన మొదటి రౌండ్ పోలింగ్ సందర్భంలో జరిగిన గ్రూపు సంఘర్షణలలోను, పోలీసు కాల్పులలోను మొత్తం 18 మంది చనిపోయినట్లు విన్న ఇక్కడికు అందిన అధికార సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

గోహ్‌లో 10 మంది, ఘోసి, పాటిగాంవ్, షేక్‌పురాలలో ఇద్దరు చొప్పున, బార్బిగా, హిల్సాలో ఒక్కొక్కరు చొప్పున చనిపోయారు.

హోమ్ శాఖ కార్యదర్శి శ్రీ ఆర్. ఎస్. దాస్ విన్న సమాచారం విలేకరులతో మాట్లాడుతూ, పరాన్ జిల్లాలోని దిగ్వారావద్ద ఎన్నికల డ్యూటీలో వున్న హోమ్‌గార్డు, తన వద్దవున్న రైఫిల్ పొరపాటున ప్రేలడంవల్ల తగిలిన తూటా దెబ్బకు చనిపోయినట్లు తెలియజేశారు.

వాణిజ్య పంటలపై మార్కెట్ వదనేకొనుగోలుపన్ను: రాష్ట్రప్రభుత్వం యోచన

విశాఖపట్నం, జూన్ 12—రాష్ట్రంలో ఉత్పత్తిఅయ్యే వాణిజ్యపంటలపై ఉత్పత్తి దారుల వద్దగాక, మార్కెట్‌వర్గాలపై కొనుగోలుపన్ను విధించే విషయం రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి విన్న ఇక్కడ ప్రకటించారు.

ఇలాంటివర్గాల మహాసభలో ప్రసంగిస్తూ ఆ మొత్తాన్ని రైతుల సంక్షేమం కోసం వినియోగించాలని ఆలోచిస్తున్నట్టు అయన చెప్పారు. ప్రభుత్వానికి కొంత ఆదనంగా ఖర్చు అయినప్పటికీ, ప్రజల ప్రయోజనాల కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ శ్రద్ధ వహిస్తుందని అయన చెప్పారు.

వాణిజ్య పంటలపై ఎన్నడు ఈ సంవత్సరం, ప్రభుత్వానికి 10 కోట్ల రూపాయలు ఆదాయం లభిస్తుందనీ, రద్దు చేసినట్లు శ్రీ రెడ్డి తెలియజేశారు.

అంతకుముందు శ్రీ నరసారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ, ప్రతి జిల్లాలోను, గిరిజన ప్రాంతాలలో గిరిజనుల సమస్యలను చూడడానికి అసిస్టెంట్ సెటిల్‌మెంట్ డైరెక్టర్స్‌ను నియమించే విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నదని రెవిన్యూ మంత్రి చెప్పారు.

శ్రీ వి. బి. రాజు ఇంట్లో దొంగతనం

న్యూఢిల్లీ, జూన్ 12—ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ వి.బి.రాజు ఇంట్లో దొంగలుపడి బంగారపు గొలుసు, ఉంగరం ట్రాన్సిస్టర్ పెట్టె, చిరలుగల సూట్‌కేసు, ఇతర వస్తువులు అపహరించుకుపోయినట్లు తెలుస్తున్నది.

ఆ దొంగతనం మొన్న పట్టనగలు జరిగింది.

శ్రీ రాజు కుమార్తె కుమారి దేవిరాజు పోలీసులకు ఆ వివరాలు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సమితిలో అమెరికా ప్రతినిధి వైఖరి మారగల సూచన

వాషింగ్టన్, జూన్ 12—ఐక్య రాజ్య సమితిలో అమెరికన్ రాయబారిగా తాము నియమించిన విదేశాంగ్య వ్యక్తి శ్రీ ఆండ్రూ యంగ్ ఆఫ్రికా సమస్యలపై అతిగా దృష్టిని కేంద్రీకరిస్తున్న మాట నిజమేనని అమెరికా అధ్యక్షుడు శ్రీ జిమ్మీ కార్టర్ అన్నారు.

ఒక ఇంటర్వ్యూలో శ్రీ కార్టర్‌పై అభియోగాన్ని పేర్కొన్నట్టు వైట్ హౌస్ విన్న దారి చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

పోయిన మంగళవారం శ్రీ యంగ్‌తో శ్రీ కార్టర్ జరిపిన సమావేశంలో సమితిలో అమెరికా ప్రతినిధి తమ దృష్టిని ఆఫ్రికా ఖండంలోని దేశాలపై, ఆసియా దేశాలపై ప్రసరింప చేయడం అవసరమని అంగీకరించడం జరిగినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

రొడీషియా సమస్య పరిష్కారానికి పోరుతోపాటుచర్చలుకొనసాగింపు

—కామన్వెల్త్ నాయకుల వైఖరి

లండన్, జూన్ 12— రొడీషియా సమస్య పరిష్కారానికి పోరాటంతోపాటు, చర్చలు కూడా కొనసాగాలన్న సూత్రాన్ని అనుసరించడానికి కామన్వెల్త్ సమావేశంలో ఒక ఒప్పందం కుదిరే అవకాశం కనిపిస్తున్నది.

ప్రసంగంలో అకలీదారితో సహమత మౌతున్న కొట్లాడి ప్రజల అవసరాలతీర్చడానికి కామన్వెల్త్ గ్రేట్ కొనగల చర్యలను గురించి తీవ్రంగా ఆలోచిస్తున్నట్టు నాయకులు విన్న నేడు స్కాట్‌లాండులో విశ్రాంతి తీసుకుంటున్నారు. రెండురోజుల విశ్రాంతి సమయంలో వారు ప్రయివేటుగా సంభాషణలు జరుపుకుంటున్నారు.

రొడీషియాలో చట్టవిరుద్ధంగా పాలన సాగిస్తున్న ప్రధాని శ్రీ స్మిత్ ఆదేశంలో జాతీయవాదులకు ఎప్పటికీ అధికారాన్ని అప్పగించబోమన్న అనుమానం యిక్కడ వ్యాపించివుంది. కాంతియుత పరిష్కారానికి ఒక నెపు చర్చలు జరుపుతూనే, నాయకులు పోరాటం కూడా సాగాలన్న రామనేలు నాయకులు భావిస్తున్నారు.

కౌండా ఆరోపణ

డాంబియా ఆధ్యక్షుడు కెన్నెత్ కౌండా నిన్న యిక్కడ విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ ఆఫ్రికా దక్షిణ ప్రాంతంలో అగ్రరాజ్యాల సంఘర్షణను త్రుంచాలని రొడీషియా ప్రధాని స్మిత్ ప్రయత్నిస్తున్నట్టు ఆరోపించారు.

రొడీషియా జనాభాలో అయిదు శాతం కూడా లేని తెల్లవారు దేశాన్ని పరిపాలిస్తున్నట్టు అయన విమర్శిస్తూ, తెల్లవారిలో యూరపర్గానికి చెందిన వారు మాత్రమే విడిగా వున్నట్టు శ్రీ కౌండా పేర్కొన్నారు.

పురుషోత్తం—జడివనం రోడ్డుపై శనివారం ఆదివారం జరిగిన కారు ప్రమాదంలో ఒకరు మరణించారు.

బీహార్‌లో ఎన్నికల ఘర్షణలలో మొత్తం 18 మంది మృతి

పాట్నా, జూన్ 12 — బీహార్‌లో మొన్న జరిగిన మొదటి రౌండ్ పోలింగ్ సందర్భంలో జరిగిన గ్రూపు సంఘర్షణలలోను, పోలీసు కాల్పులలోను మొత్తం 18 మంది చనిపోయినట్లు విన్న ఇక్కడికు అందిన అధికార సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

గోహ్‌లో 10 మంది, ఘోసి, పాటిగాంవ్, షేక్‌పురాలలో ఇద్దరు చొప్పున, బార్బిగా, హిల్సాలో ఒక్కొక్కరు చొప్పున చనిపోయారు.

హోమ్ శాఖ కార్యదర్శి శ్రీ ఆర్. ఎస్. దాస్ విన్న సమాచారం విలేకరులతో మాట్లాడుతూ, పరాన్ జిల్లాలోని దిగ్వారావద్ద ఎన్నికల డ్యూటీలో వున్న హోమ్‌గార్డు, తన వద్దవున్న రైఫిల్ పొరపాటున ప్రేలడంవల్ల తగిలిన తూటా దెబ్బకు చనిపోయినట్లు తెలియజేశారు.

రాజస్థాన్‌లో మొదటి రోజు 54.35 శాతం పోలింగ్

జైపూర్, జూన్ 12—రాజస్థాన్ అసెంబ్లీకి మొన్న జరిగిన పోలింగ్‌లో 54.35 శాతం ఓట్లు పోలైనట్టు ఇక్కడి అధికారవర్గాలవారు చెప్పారు.

మొన్న 105 నియోజకవర్గాలలో పోలింగ్ జరిగింది.

చిత్తోర్‌ఘర్ జిల్లా గంగ్రార్ (షె. కు) నియోజకవర్గంలో అతి తక్కువ శాతం (32 శాతం) ఓట్లు పోలైనాయి.

1972లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో 58.27 శాతం ఓట్లు పోలైనాయి. గత లోక్‌సభ ఎన్నికలలో 56.01 శాతం ఓట్లు పోలైనాయి.

రాచర్లలో 17 ఇళ్ళు దగ్ధం

గిద్దలూరు, జూన్ 12— ఇటీవల ప్రకాశం జిల్లా గిద్దలూరు తాలూకా రాచర్లలో ఆంధ్ర క్రైస్తవ పాఠశాలలో 17 నివాస గృహాలు, అందులో పశువులు కొట్టాలు దగ్ధమైపోయాయి.

విశాఖ ఉక్కు కర్మాగారం విరమణ జరగలేదు

—ముఖ్యమంత్రి స్పష్టీకరణ

విశాఖపట్నం, జూన్ 12— విశాఖ ఉక్కు కర్మాగారం ఏర్పాటుగురించి కేంద్ర ఉక్కుశాఖ మంత్రి తమకు యిచ్చిన హామీ యిచ్చారని, అందుచేత ఈ కర్మాగారం స్థాపన విరమణ జరగలేదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు గట్టిగా పేర్కొన్నారు.

అయన విన్న విలేకరులతో ప్రసంగిస్తూ విశాఖ ఉక్కు కర్మాగారం ఏర్పాటును స్పష్టంచేస్తూ కేంద్ర ఉక్కు శాఖమంత్రి త్వరలో పార్లమెంటులో ఒక ప్రకటన చేయగలరని తెలిపారు.

మాజీ మంత్రి ఒకరు జనతా పార్టీలో చేరినట్టు వచ్చిన వార్తలగురించి ఒక విలేకరి ప్రశ్నించగా ఇది వ్యాఖ్యానించ తగినదేనా? అని ముఖ్యమంత్రిఅన్నారు.

పురపాలక సంఘాలచే లాభదాయక పథకాల నిర్వహణకు సూచన

ప్రజలకు హెచ్చు పౌకర్యాలను కల్పించడం కోసరం పురపాలక సంఘాలు లాభదాయకమైన పథకాలను నిర్వహించాలని ముఖ్యమంత్రి విన్న సూచించారు.

విశాఖ రేవు ఎంప్లాయీస్ నిర్మించిన వాణిజ్య కాంప్లెక్సు వివాహానికి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు విన్న ప్రారంభోత్సవం చేస్తూ యిలాంటి లాభసాటి చర్యలను పురపాలక సంఘాలు జరిపాలని కోరారు.



1977-78 రైల్వే బడ్జెట్టును లోక్‌సభలో ప్రవేశపెట్టే ముందు దాన్ని పరిశీలిస్తున్న రైల్వేమంత్రి ప్రొఫెసర్ మధుదండావతే

నిర్దిష్ట ఆరోపణలుంటే శ్రీమతి గాంధిపై విచారణ

—కేంద్ర న్యాయశాఖమంత్రి ప్రకటన

న్యూయార్క్, జూన్ 12— అత్యయిక స్థితిలో అత్యాచారాలపై దర్యాప్తుకు కేంద్రం నియమించిన సంఘం ఎదుట స్పష్టమైన ఆరోపణలు చేయగలిగితే మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిపై కూడా ఆ సంఘం విచారణ జరపడానికి వీలున్నదని కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ శాంతిభూషణ్ పేర్కొన్నారు.

ఏస్థాయిలోనైనా, ఎ వ్యక్తి పైనైనా విచారణ జరపడానికి షా విచారణ సంఘానికి అధికారం వుందని అయన ప్రకటించారు.

అమెరికాలోని భారతీయులు తన గౌరవార్థం జరిగిన సమావేశంలో శ్రీ శాంతిభూషణ్ అనేక ప్రశ్నలకు జవాబు చెప్పారు. అత్యయికస్థితిలో జరిగిన అత్యాచారాలకు ప్రధాన బాధ్యత శ్రీమతి గాంధిపైనే వుండగా, ఆమెపై విచారణకు ఒక సంఘం ఏర్పాటుచేశారు.

ఎవరిని వదలిపెట్టడంజరగదనీ, అత్యాచారాలు జరిపినవారిపై స్పష్టమైన ఆరోపణలుంటే వారు ఎంత ఉన్నతులైనప్పటికీ విచారణ జరుగుతుందనీ అయన తీసిపుచ్చుతూనే ధోరణివుండదని, శ్రీ శాంతిభూషణ్ వివరించారు.

ఒక ప్రశ్నకు అయన సమాధానం చెబుతూ, ఇప్పుడు జరుగుతున్న రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో జనతాపార్టీని ప్రజలు మోరంగా ఓడిస్తే జనతా ప్రభుత్వం అధికారంలో వుండదనీ స్పష్టం చేశారు. ప్రజలకు ఇష్టం వున్నా లేకపోయినా ఆరు సంవత్సరాలు పరిపాలించవలసినదేనని అయన పైనే వుండగా, ఆమెపై విచారణకు ఒక స్పష్టంచేశారు.

విద్యాసేవే మా లక్ష్యం!
మా పరీక్షా ఫలితాలే సాక్ష్యం!
1977 మెట్రిక్‌లో మా విద్యార్థుల ఫలితాలు

1 వ తరగతి :
2156 2166 2175 2184 2109 2110 2134 2135 2138
2277 2278 2299 2400 2201 2208 2255 2261 2269
2602 2611 2724 2949 2458 2486 2530 2583 2597
3473 3478 3488 3496 3371 3417 3419 3456 3461

2 వ తరగతి :
2143 2149 2157 2162 2111 2130 2136 2139 2141
2224 2232 2246 2263 2165 2180 2185 2193 2197
2518 2543 2586 2622 2452 2479 2490 2508 2515
2772 2890 2959 3058 3438 3394 3405 3407 3424
3425 3435 3466 3513 2638 2641 2652 2657 2659

3 వ తరగతి :
2198 2217 2231 2233 2106 2124 2155 2164 2192
2281 2328 2395 2425 2234 2236 2253 2280
2516 2521 2523 2524 2440 2450 2455 2460 2512
2568 2579 2585 2587 2588 2589 2603 2609 2616
2618 2624 2640 2643 2647 2693 2697 2714 2721
2745 2746 2773 2774 2796 2807 2829 2841 2865
2894 2905 2930 2943 2949 2955 2971 [illegible] 3002
3014 3018 3028 3035 3041 [illegible] 3350 3351 3399
3408 3409 3411 3428 3430 3435 3442 [illegible]
3468 3475 3479 3501 3503 [illegible] 3613 3661 3665

సత్యమే [illegible] కష్టమే ఫలిస్తుంది.
గత 21 సంవత్సరాల నుండి విజయవు చేస్తున్న సంస్థ

రవి కళాశాల
బ్రాడీపేట — గుంటూరు
7 వ తరగతి నుండి ఇంటర్ వరకు (ఇంగ్లీషు తెలుగు మీడియంలో)
శిక్షణ ఇవ్వబడును. హాస్టలు సీట్లు పరిమితము
వెంటనే కాంటాక్టు అయండి.
ఫోన్స్ : 20917, 21192, 21545
సి. యస్. లక్ష్మి, ఎం. ఎ., ఎం. ఇడి.
ప్రిన్సిపాల్,
సి. వి. ఎస్. రెడ్డి, ఎం. ఎ. డైరెక్టర్.

యానాం అసెంబ్లీ నియోజకవర్గం విశేషాలు

ఆంధ్ర ప్రదేశ్‌లోని ఒక పెద్ద గ్రామం అంత కూడా లేని పట్టణం యానాం. అక్కడి ఎన్నికలు లేకపోతే మన పిస్తున్న కొద్దీ ప్రజలలో ఉత్సుకత ఎక్కువ వుతున్నది.

పాండిచేరి కేంద్ర పాలిత ప్రాంతానికి చెందిన ఒకటవ ప్రెంచి పాలిత ప్రదేశం. అ దా వ్రి శాసనసభకు 30 స్థానాలు వున్నాయి 1954 నవంబరు ఒకటవ తేదీన ఆ ఫ్రెంచి భూభాగం భారతదేశంలో సంలీనం అయిన తరువాత. 1955లో మొదటి సారిగా సాధారణ ఎన్నికలు జరిగాయి.

"రిప్రెజెంటేటివ్ అసెంబ్లీ"గా పిలిచే ఆ శాసనసభకు యానాం నియోజకవర్గం నుంచి శ్రీ కామిశెట్టి పరశురామవర ప్రసాదరావునాయుడు, శ్రీ యార్లా జగన్నాథరావు ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు.

1959 లో జరిగిన సాధారణ ఎన్నికలలో శ్రీ కామిశెట్టి పరశురామ వరప్రసాదరావు నాయుడు, ఆయన భార్య శ్రీమతి పావి త్రమ్మ ఇండిపెండెంటు అభ్యర్థులుగా గెలుపొందారు.

1962లో "రిప్రెజెంటేటివ్ అసెంబ్లీ" పేరు 'లెజిస్లేటివ్ అసెంబ్లీ'గా మారడంతో, అప్పటివరకు వున్న 30 అసెంబ్లీ స్థానాలు 105 తగ్గిపోయి యానాం నియోజకవర్గం ఎకసభ్య స్థానం అయినది.

1964 లో జరిగిన సాధారణ ఎన్నికలలో శ్రీ కామిశెట్టి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేసి ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1969 లో జరిగిన సాధారణ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థి, మాజీ శాసనసభ్యుడు శ్రీ యార్లా జగన్నాథరావుతో జరిగిన ముక్కోణపు పోటీలో శ్రీ కామిశెట్టి ఇండిపెండెంటు అభ్యర్థిగా విజయాన్ని సాధించారు.

1974 ఫిబ్రవరి 24 వ తేదీన యానాం నియోజకవర్గానికి జరిగిన సాధారణ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మద్దింశెట్టి సత్యమూర్తి వి. అన్నా డి. ఎం. కె. అభ్యర్థి శ్రీమతి సి యస్. జయలక్ష్మిని ఓడించి శ్రీ కామిశెట్టి పరశురామవర ప్రసాదరావునాయుడు ఇండిపెండెంటుగా జయాన్ని సాధించారు.

ఈ నెల 14వ తేదీన యానాంలో అరవ పార్టీ జరగుతున్న సాధారణ ఎన్నికలలో జనతాపార్టీ అభ్యర్థిగా శ్రీ కామిశెట్టి పరశురామవర ప్రసాదరావునాయుడు, కాంగ్రెసు అభ్యర్థిగా మహమ్మద్ అబ్దుల్ కాదర్‌జిలాని, ఇండిపెండెంటుగా శ్రీ మద్దింశెట్టి సత్యమూర్తి పోటీచేస్తున్నారు.

1 74 నాటి అర్భాటం ఈనాడు ఎక్కడా కనిపించడం లేదు.

ప్రశాంతి వాతావరణంలో ఎన్నికల కార్యక్రమం కొనసాగుతున్నది.

అభ్యర్థులు ఎవరికివారు ఈ సారి విజయం తమదేనని భావిస్తున్నారు.

యానాం శాసనసభ నియోజకవర్గమే కాని, ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయతీకి వున్నంతమంది కూడా ఓటర్లు లేరు.

యానాం మొత్తం ఓటర్లు 5 028 మంది హరిజనులు. ఎనిమిదివందల మంది అగ్నికులక్షత్రియులు. రెండువందల మంది ముస్లింలు కాగా 1500 మంది వరకు కాపులు. మిగిలిన వారు ఇతర కులాలకు చెందిన వారు వున్నారు.

కడచిన లోక్‌సభ ఎన్నికలలో ఆంధ్ర ప్రదేశ్‌లో 42 స్థానాలలో 41 స్థానాలు కాంగ్రెసుకు దక్కగా, యానాం నియోజకవర్గం వున్న లోక్‌సభ స్థానాన్ని అన్నా డి. ఎం. కె గెలుచుకొన్నది, అయితే, ఇది శాసనసభకు ఎన్నిక.

మూడు నెలల క్రితం జరిగిన లోక్‌సభ ఎన్నికలలో ఇప్పటి జనతా పార్టీ అభ్యర్థి కాంగ్రెసుమన మద్దంవగా, ఇప్పటి కాంగ్రెసు అభ్యర్థి అన్నాడి. ఎం. కె. అభ్యర్థిని సమర్థించారు. ఈ నాటి ఇండిపెండెంటు అభ్యర్థి అన్నాడి. ఎం. కె. అభ్యర్థిని సమర్థించారు.

14వ తేదీన జరిగే యానాం శాసనసభ ఎన్నిక వలితం వలితాలను ప్రకటించే వరకు "గుప్త సమాచారం" గానే భావిస్తున్నారు.

"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి,
కాకినాడ.

చిత్రసీమ

విజయవాడలో 'ఆడది బానిసకాదు' చిత్రప్రారంభోత్సవం

రివరమ్ బ్రాడక్షన్స్ గాంధేయ సిద్ధాంతాలకు అనుగుణంగా అంతా కొత్తవారితో నిర్మిస్తున్న "ఆడది బానిస కాదు" తెలుగు సాంఘికచిత్రానికి మొన్న విజయవాడగాంధీ నగర్‌లో బ్రాంది అపీసులో ప్రారంభోత్సవం జరిగింది. శ్రీ ఎమ్. సీతారామయ్య క్లాప్ కొట్టారు. ముహూర్తం షాట్ దేవుని విగ్రహంమీద చిత్రీకరించారు. చిత్ర పరిశ్రమలోని పలువురు పెద్దలు విచ్చేసి నిర్మాతలను అభినందించారు. నటీనటులు ఈ చిత్ర నిర్మాణంలో భాగస్వాములు. "బిల్లర దేవుళ్ళు" చిత్రంలో నటించిన శ్రీ రామకృష్ణను హీరోగా ఎంపిక చేశారు. మిగతా పాత్రలకు కొత్త నటీనటులను ఎన్నుకుని త్వరలో విజయవాడ పరిసర ప్రాంతాలలో షూటింగు జరపడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం శ్రీ ఎ. ఆర్. మోహన్, మాటలు, పాటలు శ్రీరమాకాంత్, సంగీతం, శ్రీ కె. యస్. ఆర్. మూర్తి, కెమేరా: శ్రీ ఎ. రవిబంద్ర.

"నాదల్ల పార్టీకి హానైతే రాజకీయ సన్యాసం"

శ్రీ చరణ్‌సింగ్ ప్రకటన

కలకత్తా, జూన్ 12—"నేను పార్టీలో వుండడంవల్ల దానికి హానిచేస్తున్నానని నా మిత్రులు చెబితే" మొత్తం రాజకీయాల నుంచే వైదొలగడానికి సిద్ధంగా వున్నట్లు జనతా పార్టీ నాయకుడు శ్రీ చరణ్‌సింగ్ ప్రకటించారు.

"రాజకీయ సన్యాసం చేస్తానని" ఆనందబజార్ పత్రిక విలేకరి ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ చరణ్‌సింగ్ అన్నారు.

కాంగ్రెసు వ్యతిరేకంగా ఏకైక్య ప్రతిపక్షం స్థానపక్షాలు ప్రథమములో ఒకరైన శ్రీ చరణ్ జనతాపార్టీ విచ్ఛిన్నకులలో హుడా ప్రథములు కాగలరన్న అరోపణ గురించి ప్రశ్నించగా, ఆ విధంగా మాట్లాడడమంటే తనకు వ్యతిరేకంగా కుట్ర అవుతుందని, పెట్టబడిదారులు, కొందరు రాజకీయవాదులు పట్టణాలపట్ల అభిమానం గల ఎత్రికలు ఆ కుట్రను పన్నుతున్నాయని ఆయన అన్నారు.



ఇది ఇండియాలోనే నిర్మించిన "వరాహ" అనే తవ్వోడ (డ్రెడ్జర్). మొన్న విశాఖపట్నం వచ్చింది. దీని ఖరీదు నాలుగు కోట్ల ఏడు లక్షల రూపాయలు. ఇది 70 నిమిషాలలో నాలుగు వేల టన్నుల నుట్టిపూడికను తీయగలదు

పశ్చిమగోదావరిలో దాళ్వావరి సాగు తీరు

సాంద్ర వ్యవసాయ పద్ధతుల అమలు పరిచడంగా వ్యవసాయ రంగంలో ముందంజవేసి. కడచిన మూడు పంటలుగేండ్లుగా ఎన్నో దాళ్వా పంటలో నాలుగు లక్షల ఎకరాల వరకు పరిచి ఎండింది రాష్ట్రంలో అగ్రస్థానాన్ని చేరుకున్న పశ్చిమగోదావరి జిల్లాలో గత దాళ్వా వరిసాగు—వ్యక్తిగతంగా పండించిన రైతులందరికి ఆసందాయకంగానే వున్నప్పటికి జిల్లా మొత్తం మీద విచారకరమైన పరిస్థితి నెలకొల్పాయి.

తొలకరి జేజన్‌కింద మామూలుగా ఇచ్చే రెండు లక్షల ఎకరాలు కాక, ఈ దాళ్వాకు అదనంగా ఐదు ఎకరాలకు రొటేషన్ కింద నీటిపారుదలకు అంగీకరించారు. మొత్తం 6.50 లక్షల ఎకరాలలో వరి దాళ్వా తలపెట్టారు. రవళేశ్వరం అనకట్ట గండివి పూడ్చడం విషయంలో అధికారులు చెప్పిన మాటకి, వాస్తవానికి పొంతన కుదరకపోవడంతో నిజానికి జిల్లా మొత్తంమీద 85 వేల ఎకరాలలో మాత్రమే వున్నారు.

తిగుండి రకాలు గత ఏడాదితో పోల్చితే రెట్టా ప్రాంతంలో తక్కువగా కనిపించినా, మెట్ట ప్రాంతంలో మాత్రం అధికంగా కనుపించాయి.

రైతాంగానికి పంచిన రైతులకు అనూకూలమైన అనుకూల వాతావరణం ఏర్పడడంతో అత్యధిక దిగుబడిని 38 బస్తాల వరకు చూసింది. కాని మొత్తంమీద ఈ జిల్లాలో దాళ్వా దెబ్బతిన్నది.

ఇజ్జంగా ఆవరి ప్రథమ పక్షం చివరి వరకు రవళేశ్వరంవద్ద గండికి పైన కాపర్ డామ్ నిర్మాణం పూర్తికాని పరిస్థితి వలితంగా నీటి సరఫరా లేకపోవడం దాళ్వా నిషానికి ప్రధాన కారణం. ఎన్ని దాళ్వా లేకపోగా, మామూలు దాళ్వా పంటకు రెండు మూడు తడుల నీరు వేసినా ఎండిపోవడం స్థానం చించింది.

ఆవరి మొదటి పక్షం చివరలోనే గోదావరి ఏటి విడుదల జరిగింది. అప్పటి పరిస్థితి మొండిగా నారు పోసుకుంటూ కన్నీరు రైతులు సాగుచేయాలిగాడు. మంచి వరిలాలు పొందాలిగాడు.

ముదురు నారుతో ఈ డ్వు లు జరగకపోవడం మరొక దెబ్బ.

ఏటి విడుదల తరువాతనే నారు పోసుకోవలసివచ్చినదని వీరు పక్కా అంటే వస్తాయని ఆశతో ఎదురుచూసి నారు పోసిన తేగ్రాలు ఎండిపోయి, వీటలు జారాయి, కొన్ని ప్రాంతాలలో ఎలుకల వల్ల తీవ్రమైన నష్టం వంటనిచినది.

ఆలస్యంగా దాళ్వా పడడం వలన పలు జిల్లాలపట్ల రైతులు, వ్యవసాయ శాఖ ఎన్నుంది సయితం అవసమ్మకంతోటే సాగు ప్రయత్నాలు కొనసాగించారు.

దాళ్వా పలితాలను పరిశీలించే నిమిత్తం వ్యవసాయశాఖ జిల్లాలో వివిధ ప్రాంతాలనుంచి మూడు వందల పంటకోత మచ్చలను సేకరిస్తున్నది. ఇప్పటివరకు సేకరించిన 278 మచ్చలను బట్టి చూస్తే హెక్టారుకు సగటున 17 5 బస్తాల ధాన్యం దిగుబడి కానవచ్చింది. గత సంవత్సరాల దాళ్వాలో 21 2 బస్తాలవరకు రికార్డయి వున్నది.

మెట్ట ప్రాంతాలలో ఎలుకల బెడద ఐది 31.1 బస్తాలు కాగా, ఈ దాళ్వాలో 22.7 బస్తాలు చూపింది. ఇంత ఎక్కువ తేడా మరే జోన్‌లను కానరాలేదు.

కాగా ఒకటి రెండవ జోన్‌లోని పెనుమంట్ర, పెరవలి, పోడూరు, విప్పర్రు కోడేరు, ఆకివీడు పమితి ప్రాంతాలలోనే అనుకోని అనుకూలమైన గాలిపాటు వలితంగా అత్యధిక దిగుబడి ఎకరాకు 35 బస్తాల నుంచి 38 బస్తాల వరకు వచ్చింది.

జిల్లా మొత్తంమీద ఎక్కువ భాగంలో సందించిన అన్ని అధిక దిగుబడి వరి వంగడాలు స్వల్పదిగుబడి చూపాయి. స్థానిక రకాలే గత ఏడాదితో పోల్చిచూస్తే మెరుగైన వలితాలు నిచ్చాయి.

"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి,
ఏలూరు

నాయకులలో ఐక్యత కొరవడిన రాజమండ్రి పట్టణం

స్వాతంత్ర్యదినం కాలం నుంచి ఇప్పటి వరకు తాము చేపట్టిన ఏ ఉద్యమమైనా లేక ఏసమస్యయైనా అది వలితకృతం అయ్యేంతవరకు పట్టిమింపని ఇప్పటి రాజమండ్రి నగరం ఇది. దీనికి ఉదాహరణ గోదావరి నదిపై నిర్మించబడ్డ రోడ్‌కమ్ రైలు బ్రిడ్జి. అయితే, ఇటీవల కాలంగా ఈ నగరంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవలసివున్నా వాటి అమలుకు ప్రాతుర్యంతో ప్రజలు సహకరించకపోవడంతో ఆ కార్యక్రమాలు వెనుకబడిపోవడం, చివరకు అవి ఈ నగరానికి దక్కకపోవడం పరిస్థితి ఏర్పడే ప్రమాదం కన్పిస్తున్నది.

ఉదాహరణకు తిరుమల తిరుపతి దేవస్థానం వారు రాజమండ్రిలో స్థలం చూపిస్తే సుమారు 8 లక్షల రూపాయల ఖర్చుతో కళ్యాణ మండపం నిర్మిస్తామని దానికయ్యే డబ్బు అంతా దేవస్థానమే భరిస్తుందని, కేవలం స్థలం మాత్రమే చూపించమని రెండు సంవత్సరాల క్రితం రాజమండ్రి మునిసిపాలిటీని కోరింది. అయితే, అప్పటి నుంచి కళ్యాణ మండపం నిర్మాణానికి వచ్చిన స్థలం మనం చూపించలేకపోయారు. మా పేటలో నిర్మించాలని ఇన్నిసు పేట వారు, మా పేటలో నిర్మించాలని తాంపేట వారు. అలాకాదు మా పేటలో నిర్మించాలని మరోపేటవారు పోటీలు పడడం జరుగుతోంది. దేవస్థానం ట్రస్టుబోర్డు మెంబర్లను ఎవరికివారు మోసాలు పెట్టడం జరుగుతోంది స్థంపేరణ విషయంలోనే నగర ప్రజలంతా ఒక మాటమీద లేకపోవడం ట్రస్టుబోర్డు మెంబర్లకు చికాకు తెప్పించి చివరకు ఏమీ తెల్చకుండా ఊరుకున్నట్లుగా కూడా తెలుస్తోంది

రెండవది అంధ్ర పిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారు పట్టణంలో ఒక ఓపెన్ ఎయిర్ థియేటర్ నిర్మించడానికి అంగీకరించడం. ఇటువంటి థియేటర్లు జిల్లాకు ఒకటి చొప్పున ప్రతి జిల్లాలోను నిర్మించడానికి పిలిమ్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అంగీకరించింది. దీని నిర్మాణానికయ్యే 12 లక్షల రూపాయలలో 6 లక్షలు ఏపిం డెవలప్‌మెంటు కార్పొరేషన్ భరిస్తుంది. మిగతా అరు లక్షలలో 3 లక్షలు తిరుపతి దేవస్థానం, 3 లక్షలు ప్రజలు విరాళంగా ఇవ్వవలసి వుంది.

ఈ కళా కేంద్రం నిర్మించడానికై మన జిల్లాలో రాజమహేంద్రవరం ఎన్నిక చేయబడడం ఆనందించతగ్గ విషయం. దీనికి ఎల్లరూ తమ వంతూ సహకరించడం కూడా. అయితే, 3 లక్షల రూపాయలు విరాళాలుగా ఇవ్వాలంటేనే వెనుకంజ వేస్తున్నారు.

దానికి ఎలాగైనా ఈ పట్టణంలో నిర్మించాలని కలాభిమానులైన రాజమండ్రి మునిసిపల్ కమిషనర్ శ్రీ ఎ. మన్మథరావు తనకు ఎవరూ సహకరించకపోయినా విరాళాలు ప్రోగుచేయడంలో ఎంతో శ్రమ తీసుకొంటున్నారు.

వీరికి సహకరించవలసిన బాధ్యత ప్రజలపై లేదా? ముఖ్యంగా నగరానికంతకి తామే నాయకులమని చెప్పుకొనే పట్టణ కాంగ్రెసు కమిటీ మొదలుకొని ప్రతిపక్షీయ నేతవున్న యువజనకాంగ్రెసు నాయకులు అలాగే క్యమూనిస్టు పమితి, కౌన్సిల్, యువజనసంఘాల నాయకులు, అసోసియేషన్ వంటి ఇతర వ్యక్తులనాయకులు నగర అభివృద్ధికి ఎంచేస్తున్నారో అలోచించాలి.

ఏవిధ వార్డు నాయకులు పోయి. కార్యదీక్షపరులుగా మారి మన సమస్యలను పరిష్కరింపబడడానికి ఒకరితో ఒకరు చేయిచేయి కలిపి పని చేయవలసిన అవసరం ఎంతైనావుంది.

ముఖ్యంగా పైన తెలిపిన "కళ్యాణ మండపం" నిర్మాణానికి స్థలం చూపించడంలోను, ఓపెన్ థియేటర్ నిర్మాణానికి విరాళాలు ప్రోగుచేయడంలో కలిసికట్టుగా పని చేసి వాటిని సత్వరమే నిర్మించుకొనేటట్లు చేసుకోవలసిన బాధ్యత ఎంతైనా వుంది.

వీటి విషయంలో మన నగర వాసి అయిన మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు, శాసనమండలి సభ్యులు శ్రీ ఎన్నీ దుబాబైయ్య వెంటనే కలుగజేసుకొని ప్రజలందరిని ఎక్కత్రాపై నిలబెట్టి స్థంపేరణలో, విరాళాలు పోగుచేయడంలో తగిన సలహాలను, సహకారాలను అందించవలసిన అవసరం కూడా ఎంతైనా వుంది.

మరో విషయమేమంటే స్థానిక గౌతమీ కోఆపరేటివ్ సూపర్ బజార్ కొన్ని లక్షల రూపాయల నష్టంతో నడుపబడుతున్నట్లు. అది చివరకు మూసివేయబడే పరిస్థితికి రానున్నట్లుకూడా రూఢిగా తెలుస్తోంది ఈ విషయంలో కూడా ప్రజాసహకారం కలుగజేసుకొని అది నష్టంలో నడుపబడుతుండడానికి కారణాలు తెలుసుకొని వాటిని అరికట్టడంలోను, అది సక్రమంగా నడుపబడేటట్లు చూడడంలో తగిన చర్యలు తీసుకోవడం చాలా అవసరం.

—"ఆంధ్రజ్యోతి" విలేకరి,
రాజమండ్రి.

మాచవరం పంచాయతి

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

1977 జూన్ 13 సోమవారం
శ్రీ వింగళనామ సంవత్సర
జ్యేష్ఠ శు॥ ద్వాదశి: సా॥ 4_31
భరణి: రా॥ 12_30
వర్జ్యం: ఉ॥ 8_48 నుంచి
10_29 వరకు

* * *

1977 జూన్ 14 మంగళవారం
శ్రీ వింగళనామ సంవత్సర
జ్యేష్ఠ శు॥ త్రయోదశి: సా॥ 6_22
కృత్తిక: రా॥ 2_59
వర్జ్యం: మ॥ 1_44 నుంచి
3_21 వరకు

తణుకు, గోదావరిజిల్లా అమలాపురం సమితిలోని మాచవరం పంచాయతీ 10 వార్డులు కలిగి 13 562 మంది జనాభా వున్నది. ఈ పంచాయతి పంచాయతీ రాయం లక్ష 25 వేల రూపాయలు.

పంచాయతీకి ఇండ్ల పన్ను ఎన్నుల కంటే బుధవారం జరిగే ఎకపులసంత, ఇతర మార్కెట్టువలన ఆదాయం ఎక్కువ వస్తున్నది. మార్కెట్టులోని షెడ్డులను ఇటీవలే బాగుచేయించారు. ఇంకా కొంత పని జరుగుతున్నది

విద్యుచ్ఛక్తితోపాటు, పిల్లింది జీతాలకు నెలకు సుమారు అరువేల రూపాయలు అర్చవుతున్నాయి.

ఎనిమిది హరిజన వాడలుగల ఈ పంచాయతీలో నాలుగు హరిజన వాడలకు విద్యుద్దీకరణ జరిగినది. మిగిలిన నాలుగు వాడలకు రూరల్ ఎలక్ట్రిఫికేషన్ పథకం క్రింద విద్యుద్దీకరణ మంజూరయినప్పటికి కూడా ప్రారంభం జరిగింది హరిజనవాడలన్నింటికి ఎక్కారోడ్లు, మంచినీటి సౌకర్యం వున్నాయి. బోతాయలంక, చెహారా తోర్రు మొదలగు కోతివారి అగ్రహారం రోడ్లు నిర్మాణంలో వున్నాయి

ఎడు పాఠశాలలు, ఒక ఉపకేంద్ర వైద్య కేంద్రం వున్నాయి.

ఇటీవల ఈ పంచాయతీకి పంచాయతీ రాజ్‌శాఖ వారి ఉత్తర్వులవల్ల అదనంగా ఆదాయం వచ్చే కృషి జరిగినది

"ఆంధ్రజ్యోతి" విలేకరి
అంబాజీపేట.

కౌలాలంపూర్‌లో ద్వితీయ ప్రపంచ తెలుగు మహాసభలు

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 12—ద్వితీయ ప్రపంచ తెలుగు మహాసభలు 1978 ఎప్రిల్ 8 నుంచి 17 వరకు కౌలాలంపూర్‌లో జరుగనున్నవి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు మొన్న ఉదయం పత్రికలవారికి తెలియజేశారు. మహాసభల సందర్భంలో మలేసియా ఆంధ్ర అసోసియేషన్ తీసుకున్న నిర్ణయాలు ఇక్కడి అంతర్జాతీయ తెలుగు సంస్థకు అందాయని ఆయన చెప్పారు. ద్వితీయ మహాసభల గురించి ఈ సంస్థ మలేసియా ఆంధ్ర అసోసియేషన్‌తో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నది.

మహాసభల కోసం విధానాలను రూపొందించే అధికారం మలేసియా ఆంధ్ర అసోసియేషన్, అంతర్జాతీయ తెలుగు సంస్థకు ఇచ్చింది.

ద్వితీయ తెలుగు మహాసభలకు ఆంధ్రప్రదేశ్ నుంచి 200 మంది ప్రతినిధులు హాజరు కావలసిన అవసరమున్నట్లు శ్రీ కృష్ణారావు తెలిపారు. వీరుగాక 60 మంది ఇతర రాష్ట్రాల నుంచి, 60 మంది ఇతర దేశాలనుంచి హాజరుకానున్నారని ఆయన చెప్పారు.

600 మందికి వసతులు కల్పించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని. వీరిలో 300 మంది మలేసియానుంచే ప్రతినిధులుగా హాజరవుతారని శ్రీ కృష్ణారావు చెప్పారు. సదస్సులో పాల్గొనగోరేవారు తమపేర్లను నమోదు చేసుకోవాలని, దానికి సంబంధించిన వివరాలు డైరెక్టరు. అంతర్జాతీయ తెలుగు సంస్థ, హైదరాబాద్‌వద్ద లభిస్తాయని చెప్పారు, 1977 ఆగస్టు 31వ తేదీకి ముందే రిజిస్ట్రేషన్ పూర్తిచేసుకోవాలి.

మహాసభకు హాజరు కాగోరేవారు తమ అర్జీలు తామే భరించాలని, లేదా తాము ప్రాతినిధ్యం వహించే సంఘాల సహాయాన్ని కోరాలని, ప్రయాణపుఖర్చులు రాను పోను ఐదువేల రూపాయలు అవుతాయని శ్రీ కృష్ణారావు వివరించారు. ప్రతినిధులు తగిన సంఖ్యలోవుంటే అంతర్జాతీయ తెలుగుసంస్థ రాయితీ సంపాదించడానికి ప్రయత్నిస్తుందన్నారు.

తెలుగువారందరూ ఉదారంగా విరాళాలు పంపాలని మలేషియా ఆంధ్ర అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. విరాళాలు పంపిన వారందరికీ, ప్రచురించిన మహాసభా కార్యక్రమాలు, ఎత్రాలను ఉచితంగా పంపడం జరుగుతుంది. విరాళాలను డ్రి రెకరు, అంతర్జాతీయ తెలుగు సంస్థ, బర్‌ఖ్‌పురా, హైదరాబాద్‌కు పంపవచ్చు.

సాగి సోదరులకు జిల్లా కాంగ్రెసుచే నోటీసులు జారీ

విశాఖపట్నం, జూన్ 12— మాజీమంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు, ఆయన సోదరుడు, విశాఖపట్నం పరిషత్ మాజీ అధ్యక్షులు అయిన శ్రీ సాగి సీతారామరాజులను కాంగ్రెసు నుంచి ఎందుకు బహిష్కరించరాదో తెలపాలని వీరిద్దరికి జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అరాధ్యుల అప్పారావు మొన్న నోటీసులు జారీ చేశారు.

కాంగ్రెసు వ్యతిరేక కార్యకలాపాలు సాగిస్తున్న కారణంగా వీరిద్దరికి నోటీసులు జారీచేసినట్లు ఒక ప్రకటనలో శ్రీ అప్పారావు తెలిపారు.

సాగి సోదరులిరువురూ అనేక పంచవర్షాలుగా వున్నత పదవులలో వున్నందున వారు ఇప్పటికీ కాంగ్రెసులో వుంటూ కాంగ్రెసు వ్యతిరేక చర్యలు జరుపుతున్నారని శ్రీ అప్పారావు అరోపించారు.

వంటనూనెల దిగుమతి లైసెన్స్ విధానం సవరింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 12 — దేశంలో వంట నూనెల కొరతను తీర్చేందుకు వీలుగా ఈ ఏడాది జనవరి నుంచి గత నెలాఖరు వరకు 611 కోట్ల రూపాయల మేరకు వంట నూనెల దిగుమతికై లైసెన్సు లివ్వగా, లైసెన్సుదారులు కేవలం 60 కోట్ల రూపాయల విలువగల వంట నూనెలను దిగుమతి చేసుకొన్నట్టు కేంద్ర ఎగుమతులు, దిగుమతుల శాఖ సంయుక్త ప్రధాన కంట్రోలర్ శ్రీ ఎ రామచంద్రన్ తెలిపారు.

ఈ కారణంగా వంటనూనెల దిగుమతి లైసెన్సు విధానాన్ని సవరించినట్టు అయన చెప్పారు. సరైన అవకాశంకోసం వేచి చూచేందుకే ఈ లైసెన్సును పూర్తిగా వినియోగించు కోలేదేమోనన్న అభిప్రాయాన్ని శ్రీ రామచంద్రన్ వ్యక్తం చేశారు.

ఇకముందు ఈ విధంగా జరగకుండా వుండేందుకు దిగుమతి లైసెన్సు విధానాన్ని సవరించినట్టు అయన తెలిపారు.

సవరించిన విధానం ప్రకారం వంట నూనెలు వలానా సంస్థకు లేక వ్యక్తికి దిగుమతి చేస్తున్నట్టు కేటర్ మూలంగా వంట నూనెలు ఎగుమతి చేస్తేవారుమంచి హామీని ఇవ్వడం జరుగుతుంది. దిగుమతి సంస్థ ఒప్పందాన్ని పరంపరాగ్రిమెంటు పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని అయన చెప్పారు. వంట నూనెల దిగుమతికై ఇచ్చిన లైసెన్సులను మూడు నెలల వరకు ఉపయోగించకపోతే వాటికి కాలదోషం పడుతుంది. అందువల్ల కొత్తగా లైసెన్సు లిచ్చేవ్యక్తు ఈ విధంగా పాటిస్తున్నట్టు అయన తెలిపారు. 1976—77 సంవత్సరంలో 4 985 కోట్ల రూపాయల మేరకు ఎగుమతులు జరిగాయని చెబుతూ 1977—78 సంవత్సరంలో అరువేల కోట్ల రూపాయల మేరకు ఎగుమతులు జరగగలవన్న అభిప్రాయాన్ని శ్రీ రామచంద్రన్ వ్యక్తం చేశారు.

క్రొత్త ఎగుమతి, దిగుమతి విధానం అన్నదాంట్లో రాష్ట్రపారిశ్రామికవాణిజ్య మండలి నే దిక్కుడి ఏర్పాటుచేసిన సమావేశంలో శ్రీ రామచంద్రన్ ప్రసంగిస్తూ, క్రొత్త ఎగుమతి, దిగుమతి విధానంలోని అంశాలను వివరంగా వివరించారు.

క్రొత్త దిగుమతి విధానం ముడిసరుకుల దిగుమతి నిబంధనలను సడలించడానికి మాత్రమేకాక, డిజైన్లు, డ్రాయింగులు పరిశోధనాలయాలకు కావలసిన యంత్ర పరికరాల దిగుమతికై నిర్దేశింపబడిందని అయన తెలిపారు.

దిగుమతి లైసెన్సు దరఖాస్తు ఫీజు సెంట్రల్ బ్యాంకులో మాత్రమే చెల్లించాలన్న నిబంధన గురించి కొందరు ప్రశ్నించగా, కేంద్ర మంత్రిత్వ శాఖల కార్యాలయాలలో పునర్వ్యవస్థీకరణ జరిగిన తరువాత ఒక్కొక్క మంత్రిత్వ శాఖకు ఒక్కొక్క బ్యాంకితో లావాదేవీలను ఎర్పాటుచేసి నందున వాణిజ్య మంత్రిత్వ శాఖకు సెంట్రల్ బ్యాంకిని ఏర్పాటు చేశారని, మరొక కారణం ఏమీ లేదని అయన వివరించారు.

కొలుత రాష్ట్ర వాణిజ్య పారిశ్రామిక మండలి అధ్యక్షులు శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్ స్వాగతం పలుకుతూ, కేంద్ర పౌర సరఫరాల మంత్రి శ్రీ మోహన్ ధారియా తలపెట్టిన వాణిజ్య విధానంవల్ల వాణిజ్య పారిశ్రామికరంగం ప్రతాపమ్ము కాస్త చూరగొనగలదనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

విదేశాల నుంచి వంట నూనెలు సరఫరా చేసేవారు దిగుమతిదారులకి వంటేలులు 'పరం అరేంజ్‌మెంట్' గా పరిగణించాలని అయన సూచించారు.

దిగుమతి లైసెన్సులు చెల్లకపోతే వచ్చే రోజుల్లో లైసెన్సు మంజూరుచేసిన అధికారికి చెల్లించాలన్న ప్రస్తుత నిబంధనను 15 రోజులకు పెంచాలని అయన అన్నారు.

దిగుమతి లైసెన్సు దరఖాస్తులకై చెల్లించే ఫీజును సెంట్రల్ బ్యాంకులో చెల్లించాలన్న నిబంధన వల్ల కొన్ని సంస్థలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను శ్రీ హరిశ్చంద్ర ప్రసాద్ వివరించారు.

విజయవాడ, గూడూరు రైల్వే విద్యుదీకరణ కార్యక్రమం

వచ్చే ఏడాదికి పూర్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 12—విజయవాడ, గూడూరు మధ్య రైల్వేలైను విద్యుదీకరణ కార్యక్రమం ఇప్పటికి సగం పూర్తయింది. వచ్చేసంవత్సరానికి ఇదిపూర్తవుతుందని అంచనాకి వస్తుంది. మొత్తం ఈ పథకానికి 88 కోట్ల రూపాయలు అయ్యే అవుతుంది.

విజయవాడ సమీపంలో 16 కోట్ల రూపాయలతో ప్రారంభించిన 6 వాగన్ రిపేర్ వర్క్‌షాప్, నిర్మాణం కూడా మూడు సంతులు పూర్తయింది. ఇది కూడా వచ్చే సంవత్సరం పూర్తయి, రోజుకు 60 వాగన్లు బాగుచేయడానికి సంసిద్ధంగా వుంటుంది.

మంగళగిరి, తుని, కాకినాడ, పర్లీ పట్నంరోడ్డు, తెట్టు, పడుగుపాడు, జగ్గాం, కాదేపేట, హనస్పర్తి ఓవర్ బ్రిడ్జీల నిర్మాణం వచ్చే ఏడాదికి పూర్తి అవుతాయి. తీమదోలు, విదిమానూడు సమీపంలో కూడా ఈ సంవత్సరం ఓవర్ బ్రిడ్జీలు నిర్మిస్తారు.

నల్గొండ జిల్లాలో గిరిజన సంక్షేమం

నల్గొండ జిల్లాలో గిరిజనుల సంక్షేమం కోసం వివిధ రూపాలలో రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తున్నది. తెలంగాణా ప్రాంతంలోని వివిధ జిల్లాలతో పోల్చితే నల్లగొండ జిల్లాలో గిరిజనుల సంఖ్య స్వల్పం.

దేవరకొండ తాలూకాలో వున్న 451 తెంపుకుటుంబాలతోపాటు ఇతర తాలూకాలలో ఎడతెగక, యానాది, లంబాడీలు ముఖ్యంగా మిర్యాలగూడెం రెవెన్యూ డివిజన్‌లో బహుళంగా అగుపిస్తారు.

1976—77 లో 7 లక్షల రూపాయలను హాస్టళ్ళ నిర్మాణం, అత్యవసర పనులకు నిర్వహణ, బలవర్ధక ఆహారం, పశువులు కొనుగోలు వ్యాపార వృత్తుల నిమిత్తం వ్యయంచేశారు.

ప్రస్తుత సంవత్సరంలో జిల్లాలో 14 గిరిజన హాస్టళ్ళలో 563 మంది విద్యార్థులకు సౌకర్యాలను కలుగచేశారు. సంచార తెగల విద్యార్థులు 242 మందికి ఈ సౌకర్యాలను చేకూర్చారు.

గిరిజనులకు ఆర్థిక పుష్టిని చేకూర్చే కార్యక్రమాలను పంచాయతీ సమితుల ద్వారా నిర్వహిస్తున్నారు.

సామూహిక వ్యవసాయ బావుల త్రవ్వకం, పశువులు కొనుగోలు, చిన్న పిట్ట పనుల ఏర్పాటుకు 2.10 లక్షలరూపాయలు ఖర్చుపెట్టారు.

బలవర్ధక పోషకాహారాన్ని ఎస్సిమి కేంద్రం ద్వారా ఇప్పటివరకు 230 మందికి

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

అఫీసు ఆఫ్ ది అడిషనల్ చీఫ్ ఇంజనీర్
(సి) ముషీరాబాద్, హైదరాబాద్
తేదీ 3-6-1977

టెండరు నోటీసు నెం. 2

దిగువ తెలియపరచబడిన పనులు చేయుటకుగాను విడివిడిగా సీలువేసిన టెండర్లు "అంప్‌సం కంట్రాక్టు" పద్ధతిపై ఎ పి ఎస్ ఆర్ టి సి రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుండి మరియు కార్పొరేషన్‌తో రిజిస్టర్డు పొందినట్లుగా లోబడి సి, డబ్ల్యు, డి. (ఆర్ & బి) రైల్వేలు. మునిసిపాలిటీలు వగైరాల కంట్రాక్టర్ల నుండి 14-7-1977 తేదీ మధ్యాహ్నం గం. 1-00 వరకు అడిషనల్ చీఫ్ ఇంజనీరు (సి) ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. ముషీరాబాద్, హైదరాబాద్ వారిచే వారి కార్యాలయమునందు తీసుకోబడును. అదే రోజు మధ్యాహ్నం గం. 2-00 ల నుండి తెరువబడును. టెండరుదారు లేక వారి అధికారయుత ప్రతినిధులు టెండర్లు తెరచు సమయమున హాజరగుటకు అనుమతి ఇవ్వబడును.

క్రమ సంఖ్య	పనియొక్క పేరు	టెండరు డిపాజిట్	ఎర్నెస్టుమని డిపాజిట్ టెండరుతో పాటు 1% డి.డి.	ఎర్నెస్టుమని డిపాజిట్ అగ్రిమెంటు సమయంలో 1%	పూర్తి చేయవలసిన కాలపరిమితి	టెండరు ఫారం వెల
1.	విజయవాడ వద్ద 22'-0" ఎత్తుగా సెంట్రల్ కేప్‌తో పాటుగా ఆఫీసు అకామిడేషనుకు ఆఫ్ సైడింగ్ కవరుపై మొదటిఅంతస్తునిర్మించుట	4 023/-	2.682/-	5 నెలలు	200.00 + 9.00
2.	నరసంపేట(వి.వద్దు) వద్ద ఆఫ్ సైడింగ్ నిర్మించుట.	3.150/-	2.100/-	5 నెలలు	200.00 + 9.0
3.	మదనపల్లి ఆఫ్ డిపో వద్ద ఎమెం యొక్క వి ఎ ర అయిలుకుల (సివిల్ పనులు)	6.888/-	4.255/-	8 నెలలు	380.00 + 16.25
4.	తిరుపతి ఆఫ్ సైడింగు వద్ద 60'-0" ఎత్తు హైస్టేజింగ్ పై 30 000 గాలన్ల లేక (1.35 000 లిటర్ల) కెపాసిటీ కలిగిన ఆర్. సి. సి. ఓవర్ హెడ్ టాంక్ నిర్మించుట.	1 277/-	851/-	4 నెలలు	40.00 + 1.75
5.	చిత్తూరు ఆఫ్ డిపోవద్ద 40'-0" హై (12.20 మీ.) స్టేజింగ్ పై 20.000 గాలన్లు లేక (90.000 లిటర్ల) కెపాసిటీ కలిగిన ఓవర్ హెడ్ టాంక్ నిర్మించుట	750/-	500/-	3 నెలలు	25.00 + 1.25
6.	మదనపల్లిలో ఆఫ్ సైడింగ్ నిర్మించుట (సివిల్ పనులు)	7.685/-	5.090/-	8 నెలలు	400.00 + 17.00
7.	కర్నూలులో ఆఫ్ సైడింగ్ నిర్మించుట. గార్డ్ ఎస్. మరియు మోడటి అంతస్తు (సి. పనులు)	21.000/-	14.000/-	10 నెలలు	500.00 + 21.75
8.	హిందూపూర్‌లో ఆఫ్ సైడింగు నిర్మించుట - గ్రౌండ్ & మెజనైన్ ఫ్లోరు (సివిల్ పనులు)	7 640/-	5 093/-	8 నెలలు	460.00 + 19.75
9.	పెద్దపల్లిలో ఆఫ్ సైడింగు నిర్మించుట - గ్రౌండ్ ఫ్లోర్ (సివిల్ పనులు)	2,975/-	1.683/-	4 నెలలు	100.00 + 4.25
10	తూనుగుండలో 22'-0" గ్రౌండ్ లెవల్ కేప్‌తో ఆఫీసు అకామిడేషను కొరకు ఆఫ్ సైడింగ్ కవరుపై మొదటి అంతస్తు నిర్మించుట	4.082/-	2.721/-	5 నెలలు	200.00 + 9.00
11.	ఎంకరుపురంలో ఆఫ్ సైడింగు నిర్మించుట (గ్రౌండ్ ఫ్లోర్) (సివిల్ పనులు)	1.700/-	1.133/-	4 నెలలు	60.00 + 2.75
12.	పర్కాలలో ఆఫ్ సైడింగు నిర్మించుట (గ్రౌండ్ ఫ్లోర్) (సివిల్ పనులు)	2,343/-	1.562/-	4 నెలలు	80.00 + 3.50
13.	నెల్లూరులో ఆఫ్ సైడింగుపై మొదటి అంతస్తు నిర్మించుట (సివిల్ పనులు)	5,672/-	2,981/-	5 నెలలు	180.00 + 7.75
14.	కావలి ఆఫ్ డిపోలో ఎం.సి. ఆఫీసు మరియు స్టోర్సు నిర్మించుట (గ్రౌండ్ ఫ్లోరు) (సివిల్ పనులు)	3.114/-	2 076/-	5 నెలలు	100.00 + 4.25
15.	కొత్తగూడెం ఆఫ్ సైడింగులో వాషింగ్ కాంప్లెక్సు నిర్మించుట (సివిల్ పనులు)	1.125/-	750/-	6 నెలలు	40.00 + 1.75
16.	రాజోలు జిల్లా సర్వేయులతో ఆఫ్ షెల్టరు నిర్మించుట (సివిల్ పనులు)	1.125/-	750/-	4 నెలలు	40.00 + 1.75
17.	కడపలో 60'-0" హైస్టేజింగ్‌పై 30,000 గాలన్లు లేక (1,35,000 లిటర్లు) కెపాసిటీగల ఆర్.సి.సి. ఓవర్ హెడ్ టాంక్ నిర్మించుట	1.277/-	851/-	4 నెలలు	40.00 + 1.75
18.	హనుమకొండ ఆఫ్ సైడింగులో 60'-0" హైస్టేజింగ్ పై 30,000 గాలన్లు లేక (1,35,000 లిటర్లు) కెపాసిటీ గల ఆర్.సి.సి. ఓవర్ హెడ్ టాంక్ నిర్మించుట.	1.125/-	750/-	4 నెలలు	40.00 + 1.75
19.	విజయవాడ ఆఫ్ సైడింగులో 60'-0" హైస్టేజింగ్ పై 30,000 గాలన్లు లేక (1,35,000 లిటర్లు) కెపాసిటీ కలిగిన ఆర్.సి.సి. ఓవర్ హెడ్ టాంక్ నిర్మించుట	1 25/-	750/-	4 నెలలు	40.00 + 1.75

యుద్ధ విధానాలలో మార్పుల అవగాహన ఆవశ్యకత

రాష్ట్రగవర్నర్ శ్రీమతి శారదాముఖర్జీ ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 12— నిరంతరం జాతీయ, సాంకేతిక పరిశోధనల ఫలితంగా ఆధునిక యుద్ధ పరికరాలు రూపొందినందున యుద్ధ విధానంలో ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులను జాగరూకతతో పరిశీలించి వాటిని అమలు జరిపినప్పుడే మన ప్రాదేశిక సమగ్రత సురక్షితంగా వుంటుందని రాష్ట్ర గవర్నరు శ్రీమతి శారదా ముఖర్జీ మొన్న తెలియజేశారు.

ఇక్కడకు 40 కిలోమీటర్ల దూరంలో నర్సాపూర్ రోడ్‌లో వున్న ఎయిర్ ఫోర్స్ అకాడమీలో వైమానికదళం నాలుగవదళంలో 18 మాసాలపాటు శిక్షణపొందిన కేడెట్లకు "అధికార హోదా చిహ్నాలకు అందజేస్తూ, గవర్నరు. గతంలో జరిగిన రెండు యుద్ధాలలో వైమానికదళం కక్షి సమర్థ్యాలు జాతికే గౌరవం కల్గించాయని పేర్కొంటూ, శిక్షణపొందిన కేడెట్లు తమ అత్యున్నత సేవలను సంతృప్తికరంగా దేశంలో అందించి, విధి నిర్వహణలో తృప్తిపొందాలని ఉద్బోధించారు.

కాను ఆంధ్రప్రదేశ్ గవర్నరు హోదాలో సమావేశానికి హాజరైనా. వైమానిక దళ పట్టుల కుటుంబంలో ఒక దానిగానే భావిస్తున్నానని శ్రీమతి శారదా ముఖర్జీ తమ ప్రసంగంలో పేర్కొన్నప్పుడు "పాప్పింగ్ బాట్ పెరేడ్" తలకిందదానికి వచ్చిన వైమానికదళం ఉన్నతాధికారులతోపాటు వేలమంది ప్రేక్షకులు హర్షధ్వానాలు చేశారు.

తొలుత భారత వైమానికదళం శిక్షణ విభాగం అధికారి ఎయిర్‌మార్షల్ రణధీర్ సింగ్ గవర్నర్‌ను వేదికమీదికి సాదరంగా తీసుకువచ్చారు.

శిక్షణలో అత్యున్నత ప్రతిభా విశేషాన్ని ప్రదర్శించిన పైలట్ ఆఫీసరు బి ఎస్. ఉన్నికృష్ణన్‌కు "నవంగార్ కత్తి". పైలట్ ఆఫీసరు ఆర్. ఇ. ఫెర్నాండెజ్‌కు "తోల్‌పూర్ కత్తి"ని, పైలట్ ఆఫీసరు జి ఆర్. ప్రసాద్‌కు "నావిగేషన్ ట్రోఫీ"ని గవర్నరు అందచేశారు.

శిక్షణపొందిన అభ్యర్థుల తరువాత ప్రదర్శనను తిలకించేందుకు వైమానిక దళం సీనియర్ అధికారులతోపాటు, విదేశాలకు చెందిన వైమానిక, వైమానిక దళాల ప్రతినిధులు కూడా హాజరయ్యారు.

క్రింద తరువాత ప్రదర్శన జరుగుతుండగా, శిక్షణ అధ్యాపకులు, చీఫ్ ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టరు ఎ. ఎస్. వైస్ వాయత్యంలో 12 విమానాలతో గగనతలంలో తరువాత ప్రదర్శన గావించారు.

తుపానులో చిక్కుకున్నవారి తరలింపుకు హెలికాప్టర్ వినియోగం

బొంబాయి, జూన్ 12— బాంబే హైలో పెట్రోలు ఉత్పత్తి వేదిక 'ఎ'పై పని చేస్తున్న ఎడుగురు తుపానులో చిక్కుకుపోగా, వారిని రక్షించడానికి భారత వైమానిక దళం ఎం. ఐ-8 హెలికాప్టర్‌ను వినియోగించారు.

ఉత్పత్తి వేదికపైన హెలికాప్టర్ దిగడానికి వీలులేక పోవడంవల్ల తుపానులో చిక్కుకున్నవారు ఒక్కొక్కరుగా హెలికాప్టర్ తలుపును పట్టుకొని వ్రేలాడుతూ వుండగా: మరొకరు పైలట్‌కు తగినరీతిగా సంకేతాలు అందిస్తూ, సురక్షిత ప్రాంతానికి చేరుకున్నారు.

టెండరు నోటీసు

అనిగండ్లపాడు గ్రామ పంచాయితీ

కృష్ణాజిల్లా నందిగామ తాలూకా అనిగండ్లపాడు గ్రామ పంచాయతీలో గల ఈ దిగువ పనులు చేయుటకు రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు 19-6-1977వ తేదీ సాయంత్రం 4 గం.ల వరకు తీసుకొనబడును. అదేరోజు సాయంత్రం గం 4-30 ని.లకు టెండరుదార్ల సమక్షములో గ్రామ పంచాయతీ కార్యాలయములో సర్పంచ్‌గారిచే తెరువబడును. టెండర్లను ఆమోదించుటగాని లేక తిరస్కరించుటకుగాని సర్పంచ్‌గార్కి అన్ని హక్కులు కలవు. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును. టెండరు డిపాజిట్టు చలానా లేక సదరు ఆఫీసు M.G.లోగాని చెల్లించిన రసీదు దరఖాస్తుకు జతపర్చినవలయును. డిపాజిట్టు చెల్లించిన దరఖాస్తులు పరిశీలింపబడవు. టెండరు డిపాజిట్టు "గ్రామ పంచాయితీ అనిగండ్లపాడు పండ్లు"కు చెల్లింపవలెను. దరఖాస్తులు 16-6-1977 నుండి 19-6-1977 సాయంత్రం 4 గం.ల వరకు తీసుకొనబడును.

వరుస నెం.	పని పేరు	ఎస్టిమేటు	ఇ.ఎం.డి (5%)
1.	మెయిను బజారునుండి గింజుపల్లి రామయ్య ఇంటి వరకు గ్రావెలు రోడ్డు వేయుట	రు 2 450/-	రు 123/
2.	నెల్లూరు వారి మిల్లు నుండి పీర్ల దావడి వరకు గ్రావెలు రోడ్డు వేయుట	3,360/-	168/-
3.	పశువుల అనువుత్రి నుండి పెమగంచిప్రోలు మెయిన్ రోడ్డు వరకు గ్రావెలు రోడ్డు వేయుట	5,000/-	250/-
4.	తాళ్ళూరు సర్వయ్యగారి ఇంటి నుండి బోసు విగ్రహం వరకు గ్రావెలు రోడ్డు వేయుట	3,360/-	168/-
5.	హరిజనవాడ జండా అడుగు నుండి కోట సత్యం కొట్టు వరకు గ్రావెలు రోడ్డు వేయుట	4,200/-	213/-
6.	ముంద్రి వాగేశ్వరరావు ఇంటి నుండి మెయిను బజారు వరకు గ్రావెలు రోడ్డు వేయుట	3,360/-	168/-

నెల్లూరు రామనాథం
సర్పంచ్
గ్రామ పంచాయితి అనిగండ్లపాడు

అనిగండ్లపాడు
తేది. 10-6-77

నోటు.

1. టెండరు డాక్యుమెంటు బదులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ యొక్క ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (హెచ్ బి), ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. హైదరాబాద్ వారి పేర డ్రాఫ్ట్ తీసుకొని దానితోపాటు టెండరు డాక్యుమెంట్లు సమర్పించుకొరకు దరఖాస్తు జతపరచి 6-7-1977 లోపల అందినట్లుగా పంపవలయును. టెండరు డాక్యుమెంట్లు బదులు జతపరచని దరఖాస్తులు, పర్మిట్ తేదీ తర్వాత చేరు దరఖాస్తులు తిరస్కరింపబడును. టెండరు డాక్యుమెంట్లు స్వయంగా లేక వారి అధికార ఏజంటుద్వారా పొందవచ్చును. లేదా అర్థనర పోస్టేజి క్రింద ప్రతి అయిలుకు రు. 2-50 అదనముగా చెల్లించి, పోస్టు ద్వారా పొందవచ్చును. అట్టు పోస్టులో పంపబడినపుడు అవి చేరుటలో ఆలస్యము జరిగినను, లేదా పోయినను కార్పొరేషన్ ఎట్టి బాధ్యత వహించదు. టెండరుదారు దాఖలుపైన మాత్రమే పోస్టులో పంపబడును.

2. టెండరు డాక్యుమెంట్లు అరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.

2. ఏ కారణము తెలుపకనే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను పాక్షికంగా లేక పూర్తిగా తిరస్కరించు/వాయిదావేయు అధికారము అడిషనల్ చీఫ్ ఇంజనీర్ (సి), ఎ.పి.ఎస్ ఆర్.టి.సి. ముషీరాబాద్, హైదరాబాద్ వారు రిజర్వు చేసుకొని వున్నారు.

4. టెండరుదార్లు తమ టెండర్లతోపాటు ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికెట్ జతపరచవలయును.

5. ఆయా పనులకు సంబంధించిన ప్లానులు పరిశీలనకు లభ్యమగును.

6. టెండరు షెడ్యూళ్ళు 7-7-1977 నుండి జారీ చేయబడును.

7. అన్ని అయిటములకు టెండరు షెడ్యూళ్ళు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (హెచ్ బి) ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. వారి నుండి పొందవచ్చును.

8. 1.00 లక్ష వరకు గల పనులకు ఎర్నెస్టు మనీ డిపాజిట్ చెల్లింపులో నిరుద్యోగులకు కన్సెషన్ రిబ్రింగ్ కాబడిన ఇంజనీర్లు మరియు డైరెక్టరు ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్‌చే స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌గా రిజిస్టరు అయిన సంస్థలకు మినహాయింపు ఇవ్వబడును.

9. ఎర్నెస్టుమని డిపాజిట్ క్రింద మనీ ఆర్డర్లు, చెక్కులు, బ్యాంకు లేక ఇతర గ్యారంటీలు అంగీకరించబడవు. ఎర్నెస్టుమనీడిపాజిట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (హెచ్ బి) ఎ.పి.ఎస్ ఆర్.టి.సి హైదరాబాద్‌కు చెల్లింపు అయ్యేలా షెడ్యూలు బ్యాంకు దేనినుండి అయినా క్రాసు చేయబడిన బ్యాంకు డ్రాఫ్టు ద్వారా 13-7-77వ తేదీ నాటికి లేదా అలోగా గాని కార్యాలయము పనిచేయు ఏ దినమునైనా చెల్లింపవలయును లేదా టెండరుకు జత పరచవలయును.

(సం) సి. ఎస్. శివరామయ్య.
అడిషనల్ చీఫ్ ఇంజనీర్ (సివిల్)

అమ్మకమునకు

దిగువ తెలియపర్చబడిన సెకండ్‌హాండ్ వాహనములు అమ్మకమునకు లభించును.

వ. నెం.	రిజిస్ట్రేషన్ నెంబరు	తయారీ & వివరము	ఉత్పత్తి చేసిన సంవత్సరం లేక మోడలు	వాహనము స్థితి
కార్లు				
1.	ఎ.పి.డబ్ల్యు 7862	అంబాసిడర్ మార్క్ II	1970	రన్నింగ్ కండిషన్
2.	ఎ. డి. వై 4950	-డిటో-	1969	-డిటో-
జీపు				
	ఎ పి డబ్ల్యు 7954	విల్లీస్ యూనివర్సల్ 2 వీల్-పెట్రోలితో నడిచేది	1972	-డిటో-
ట్రాక్టరు	ఎ.పి.డబ్ల్యు 118	పార్మాల్ హెచ్ పవరిన్	1961	ఉన్నది ఉన్నస్థితిలో

ఆసక్తిగలవారు వారి సీలువేసిన టెండర్లు శ్రీ వి. వి. పూర్ణయ్య చీఫ్ ఎగ్జిక్యూటివ్, ది ఆంధ్రా పవర్స్ లిమిటెడ్, వెంకటరాయపురం, తణుకు-534 211 వద్ద గో. జిల్లా వారి పేర ఈ నోటీసు ప్రకటించబడిన తేదీ నుండి -ఎది రోజులలోపు వారికి అందునట్లు పంపవలయును. కడపటైన "సెకండ్‌హాండ్ వాహనముల కొరకు టెండరు" అని వ్రాయాలి — వాహనములు పై చిరునామా నందు కార్యాలయము పనిచేయు గంటలలో పరిశీలించుకొనవచ్చును.

ఆఫీస్ ఆఫ్ ది కమీషనర్
ఎండోమెంట్సు — హైదరాబాదు

నోటీసు అప్లికేషన్

నెం. C1/16910/77 ది 20-6-1977

1987 ఎ.పి.ఎస్. అండ్ హెచ్. ఆర్. ఐ. అండ్ ఇ. చట్టం 17 వ సెక్షను 74 (1) క్రింద నోటీసు.

నెల్లూరు జిల్లా. సూళూరుపేట టౌన్ మరియు తాలూకాలోని శ్రీ బాలాంజనేయ స్వామి దేవాలయపు ట్రస్టుబోర్డుయొక్క చైర్మన్ ఆ దేవాలయమునకు చెందిన దిగువ పేర్కొన్న షెడ్యూలులో వివరముగా తెలుపబడిన ఎ 3 52 సెంట్ల విస్తీర్ణంగల భూమి అమ్మకంనకు అనుమతికి దరఖాస్తు చేసియున్నారు. ఈ విషయమందు ఆసక్తిగల వ్యక్తులు ఈ ప్రతిపాదనకు అభ్యంతరములు మరియు సలహాలు ఉన్నచో వ్రాతపూర్వకంగా ఈ కార్యాలయమునకు ది 7-7-77 లోగా చేరునట్లు పంపాలి.

ఈ వ్యవహారంపై ది. 4-7-77 మధ్యాహ్నం గం. 2-00 లకు కమీషనర్ వారిచే వాంగ్మల్లి, హైదరాబాదు నందలి వారి కార్యాలయమునందు విచారణ జరుపబడును.

విచారణకు హాజరు కాని పక్షంలో ఏకపక్షంగా నిర్ణయం తీసుకొనబడును.

షెడ్యూలు

అ) నిర్వహింపదలచిన వ్యవహారం తరహా: బహిరంగ వేలంలో భూమిఅమ్మకం.
ఆ) నిర్వహింపదలచిన వ్యవహారంనకు సంబంధించి ఆస్తులయొక్క అచ్చితమైన వివరములు సర్వే నెంబరు విస్తీర్ణం మరియు ముఖ్యమైనవి పరిహద్దులతో సహా ఆస్తుల కైవశ పర్చే నెంబరు మరియు ఇంటి నెంబరుతో కూడా వివరములు.

గ్రామము, తాలూకా మరియు జిల్లా పేరు	సి. నెం.	విస్తీర్ణము ఎ. సెం.	సరిహద్దులు
సూళ్ళూరు పేట, నెల్లూరు జిల్లా	63/9 63/10	0-36 2-56 3-32	తూర్పు : జి. టి. రోడ్ పడమర : కాళింగ నది మరియు సర్వికాలవ ఉత్తరం : షేక్ సలామ్ సాహెబ్ స్థలము దక్షిణం : కె. బాలమ్మ ఇల్లు

(C) ప్రతిపాదనలోగల వ్యవహారమునకు సంబంధించిన ఆస్తులపై లాండ్ రెవిన్యూ ద్వారా మదింపు చేయబడిన రెవిన్యూ: రు. 6 60 పంచనకు
(D) ప్రతిపాదనలో ఉన్న ఆస్తులపై ఏమైన లావాదేవీలున్నవా: లేవు.
(E) ఈ ప్రతిపాదన అమ్మకమునకైనచో ఆశించే ధర: రు. 1,50,000 (ఒక లక్ష యాభై వేల రూపాయలు మాత్రం)

(కమీషనరు వారి ఉత్తర్వుపై)
జి. టి. నాయుడు,
పి. ఎ. (జ) టు కమీషనర్.

ఆఫీస్ ఆఫ్ ది కమీషనర్
ఎండోమెంట్సు — హైదరాబాదు

నోటీసు అప్లికేషన్

నెం. C1/ 20196 ది 20-5-77

1966 ఎ. పి. స. అండ్ హెచ్. ఆర్. ఐ. అండ్ ఇ చట్టం 17 సెక్షన్ 74 (1) క్రింద నోటీసు.

అనంతపురం జిల్లా, ఉరవకొండ సబ్ తాలూకా, పెన్నాహోబిలం (V) లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయపు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆ దేవాలయమునకు చెందిన దిగువ పేర్కొన్న షెడ్యూలులో వివరముగా తెలుపబడిన దోరు నెం. 1-40 కలిగివున్న ఇల్లు అమ్మకంనకు అనుమతికి దరఖాస్తు చేసియున్నారు. ఈ విషయమందు ఆసక్తిగల వ్యక్తులు ఈ ప్రతిపాదనకు అభ్యంతరములు మరియు సలహాలు ఉన్నచో వ్రాతపూర్వకంగా ఈ కార్యాలయమునకు 7-7-77 లోగా చేరునట్లు పంపాలి.

ఈ వ్యవహారంపై ది. 4-7-77 మధ్యాహ్నం గం. 2-00 లకు కమీషనర్ వారిచే వాంగ్మల్లి, హైదరాబాదు నందలి వారి కార్యాలయమునందు విచారణ జరుపబడును ఏ ప్రతినిధులు దాఖలు కాని పక్షంలో ఏకపక్షంగా నిర్ణయం తీసుకొనబడును.

షెడ్యూలు

a ప్రతిపాదనలోగల వ్యవహారం తరహా: బహిరంగ వేలములో విక్రయం
b ప్రతిపాదనలోగల వ్యవహారంనకు సంబంధించి ఆస్తులయొక్క అచ్చితమైన వివరములు సర్వే నెంబరు, విస్తీర్ణం మరియు ముఖ్యమైనవి పరిహద్దులతో సహా ఆస్తులకైవశ పర్చే నెంబరు మరియు ఇంటి నెంబరుతో కూడా వివరములు.

గ్రామం, తాలూకా మరియు జిల్లా పేరు	దోరు నెంబరు	వార్షిక అద్దె నెంబరు	అసెస్ మెంట్ నెం.	సరిహద్దులు
అమిదాల (V) ఉరవకొండ సబ్ తాలూకా అనంతపురం జిల్లా	1-40	1	29	తూర్పు : శ్రీ పి. పుల్లిఖార్జునకు సంబంధించిన ఖాళీ స్థలము పడమర : దాసరి మూలయ్య ఇల్లు ఉత్తరం : గుండం కొత్తన్న గుండ్ల నుంకమ్మ ఇల్లు దక్షిణం : ఇంటి ముందు బహిరంగ స్థలము

(C) ప్రతిపాదనలోగల వ్యవహారంకు సంబంధించిన ఆస్తులపై విధించబడిన పన్ను అనగా లాండ్ రెవిన్యూ, సెస్సు, క్విట్ రెంట్, గ్రౌండ్ ప్రొపర్టీ టాక్సు మొదలగు వాటితో
(d) ప్రతిపాదనలో ఉన్న ఆస్తులపై ఏమైనా లావాదేవీలున్నవా.
(e) ఈ ప్రతిపాదన అమ్మకమునకు అయినచో ఆశించు ధర: రు. 5000/- (అయిదు వేల రూపాయలుమాత్రం) అయినచో కనీసం రు. 1 15 000/-

(కమీషనరు వారి ఉత్తర్వుపై)
జి. టి. నాయుడు,
పి. ఎ. (జ) టు కమీషనర్.

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

పోను నెం. 706

దిగువ తెలియపరచబడిన పనులకు విడివిడిగా సీలువేసిన టెండర్లు నిర్ణీత ఫారములో రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుండి 27-6-77 తేదీ గం. 15-30 ల లోగా ఈ కార్యాలయమునకు అందునట్లుగా కోరబడుచున్నవి. తిరిగి అదే రోజు గం. 16-00 లకు అప్పటికి హాజరుగావున్న టెండరుదార్లు లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షములో తెరువబడును.

స్పెసిఫికేషన్ నెంబరు	పనియొక్క పేరు	టెండరు షెడ్యూలు ఖరీదు	ఎర్నెస్టుమనీ డిపాజిట్	కంట్రాక్టు తరహా
T.9/77-78	ఎ) 1/2" నుండి 3/4" వరకు హెచ్.బి.ఐ. మెషిన్ క్రష్డ్ మెటల్ రామతీర్థం హిల్ క్వారీ నుండి మార్కాపురం ఆర్.సి.సి. సెంటరుకు సప్లయిచేయుట. మెటలు ధర, లోడింగ్, ట్రాన్స్‌పోర్టింగ్, అన్‌లోడింగ్. మరియు సైట్ వద్ద స్టాకింగ్ ఛార్జీలు కలుపుకొని	రు. 5-15	రు. 1250/-	ఎల్.ఎస్.
	బి) మార్కాపురం — పొదిలిరోడ్డు 17/2 కి.మీ నుండి మార్కాపురం ఆర్.సి.సి. సెంటరుకు స్క్రీన్డ్ ఇసుక సప్లయిచేయుట — యిసుక ధర, లోడింగ్, ట్రాన్స్‌పోర్టింగ్, అన్‌లోడింగ్. మరియు సైట్‌వద్ద స్టాకింగ్ ఛార్జీలు కలుపుకొని			
T 10/77-78	ఒంగోలు ఆర్.సి.సి. సెంటరు నందు హౌస్) నుండి అద్దంకి క్లనడస్కీము ఏరియాలోని వివిధ ప్రదేశములకు 27' పొడవు గలిగిన ఆర్.సి.సి. పోల్స్ ట్రాన్స్‌పోర్టు చేయుట-లోడింగ్, కన్వేయన్స్, అన్ లోడింగ్ మరియు సైట్‌వద్ద స్టాకింగ్ ఛార్జీలు కలుపుకొని	5-15	800/-	ఎల్.ఎస్.

పైన తెలియపరచబడిన పనుల కొరకు నిర్ణీత టెండరు షెడ్యూలు ప్రతిదానికి రు. 5-15 లు వెగదుగానాని, డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ఆపరేషన్/ఒంగోలు వారిపేర తీసుకున్న డి. డి. ద్వారానాని చెల్లింపు. డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ఆపరేషన్/ఒంగోలు వారి కార్యాలయము నుండి 16-6-77 నుండి 25-6-77 వరకు కార్యాలయము పనిచేయు అన్ని దినములలో పొందవచ్చును. టెండరు షెడ్యూళ్ళు, టెండరుదారులు పోస్టు ద్వారా పొందగోరినచో అదనంగా రు. 3/- లు డి. డి. దరఖాస్తులతో పాటు పంపాలి.

నిర్ణీత టెండరు షెడ్యూలులో చేరని టెండర్లు తిరస్కరింపబడును.

ఏ కారణము చూపకుండానే ఏ టెండరు నైనా లేదు అన్ని టెండర్లను తిరస్కరించు అధికారము దిగువ సంతకముదారు రిజర్వు చేసుకొని వున్నారు.

సం/- డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్,
ఆపరేషన్ : ఒంగోలు.

LR. No 1374/77-1

ఆగ్నేయ రైల్వే

ఎంప్లాయిమెంటు నోటీసు

నెం. P/R & R/77/2/DR

దిగువ తెలియపరచబడిన ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

I. 3 (ఎనిమిది) టీచరు, గ్రేడ్ II (బయాలజీ) (షెడ్యూల్డు కులములు — 2 & షెడ్యూల్డు తెగలు — 1) — జీతపు స్కేలు : రు. 440-750 (ఆర్ ఎస్) — ఖరగ్‌పూర్, బిలాసపూర్ మరియు ఆగ్రా డివిజన్‌లకు

(ఎ) అర్హతలు : బయాలజీతో బి.ఎస్.సి., మరియు బి టి/బి ఇడి.
(బి) 4 (నాలుగు) బెంగాలీ మీడియంలో బోధించుటకు మరియు
4 (నాలుగు) హిందీ మీడియంలో బోధించుటకు.

II. 8 (ఎనిమిది) టీచరు గ్రేడు II. (జనరల్ సైన్సు) (షెడ్యూల్డు కులములు-2 అండ్ షెడ్యూల్డు తెగలు-1) జీతపు స్కేలు : రు. 440-750 (ఆర్ ఎస్)-ఖరగ్‌పూర్, ఆగ్రా అండ్ బిలాసపూర్ డివిజన్‌లకు.

(ఎ) అర్హతలు : పిజిక్స్, కెమిస్ట్రీ అండ్ లెక్కలతో బి. ఎస్. సి. మరియు బి.టి./బి. ఇ. డి.
(బి) 4 (నాలుగు) బెంగాలీ మీడియంలో బోధించుటకు మరియు
4 (నాలుగు) హిందీ మీడియంలో బోధించుటకు.

III. 4 (నాలుగు) ఫిట్టర్ (ఇంజినీరింగ్ ఇన్‌స్ట్రక్టర్ (షెడ్యూల్డు కులము-1 అండ్ షెడ్యూల్డు తెగలు-1) జీతపు స్కేలు : రు. 440-750 (ఆర్ ఎస్)-ఖరగ్‌పూర్, ఆగ్రా అండ్ బుర్దా రోడ్ డివిజన్‌లకు.

(ఎ) అర్హతలు : గుర్తింపబడిన ఇన్‌స్టిట్యూషన్ నుండి ఫిట్టర్ ట్రైనింగులో డిప్లొమాతో బి. ఎ. / బి ఎస్ సి.

IV 4 (నాలుగు) లైబ్రేరియన్ (షెడ్యూల్డు కులములు-1 అండ్ షెడ్యూల్డు తెగలు-1) జీతపు స్కేలు రు. 330-560 (ఆర్ ఎస్)-ఖరగ్‌పూర్ మరియు ఆగ్రా డివిజన్‌లకు.

అర్హతలు : లైబ్రేరియన్ షిప్‌లో డిప్లొమాతో గ్రాడ్యుయేట్.

షరతులు : అనుభవముగల అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును. 1-6-77 తేదీ నాటికి వయస్సు 40 సంవత్సరాల లోపు వుండాలి. షెడ్యూల్డు కులములు. షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు వయో పరిమితి 1-6-77 తేదీ నాటికి 45 సంవత్సరములు. పై తెలిపిన అన్ని ఉద్యోగములకు స్త్రీలు కూడా దరఖాస్తు చేయుటకు అర్హులు.

సూచనలు : 1) జీతపు స్కేలులో డియర్‌నెస్ అలవెన్సు కలపబడలేదు. నిబంధనల ప్రకారం ఇతర అలవెన్సులు అనుమతింపబడును

2. అభ్యర్థులు పైనపేర్కొన్న ఇంటర్వ్యూకు స్వంత ఖర్చులో హాజరు కావలయును.

3. ప్రభుత్వ మరియు ఇతర ఉద్యోగులు హ్యాండ్ చానల్ ద్వారా దరఖాస్తు చేయాలి. దరఖాస్తులు ఈ ఆఫీసునకు గడువు తేదీ అనగా 30-6-77 లోపల చేరాలి. ఆలస్యము జరగకుండా వుండేందుకు డూప్లికేటు దరఖాస్తు ఈ ఆఫీసునకు పంపవచ్చును. వారి యజమానులంచే ఇవ్వబడిన "నో అబ్జెక్షన్ సర్టిఫికెట్" లేకుండా వున్నచో వారు పెట్టు ఇంటర్వ్యూకు అనుమతింపబడరు.

4. అభ్యర్థులలో వున్న వికలాంగత ప్రధానము మిలటరీ సర్వీసులో లేకుండి ప్రతి పొందిన అభ్యర్థి వయోమితికు జరుగును

5. రైల్వే సర్వీసు కమిషన్ దరఖాస్తు ఫారములపై దరఖాస్తు చేయాలి వాటికోసం ప్రతి దానికి రు. 2/- (షెడ్యూల్డు కులము/షెడ్యూలు తెగల వారికి ప్రత్యేక కన్సెషనల ఫారములు రు. 0-50 పైసలు) చెల్లించి అన్ని యోగ్యమైన రైల్వే సైట్‌లు మరియు అవుటి ఎజెన్సీ ను

సరసమైన ధరలకు నిత్యావసర వస్తువుల సరఫరాకు సకల చర్యలు

—రాజ్యసభలో మంత్రి శ్రీ ధారియా హామీ

న్యూఢిల్లీ, జూన్ 11— నిత్యావసర వస్తువులను సామాన్య ప్రజానీకానికి సరసమైన ధరలకు లభించ చేయడానికి, ప్రభుత్వం సాధ్యమైన చర్యలన్నీ గైకొనగలదని వాణిజ్య పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ మోహన్‌ధారియా నేడు రాజ్యసభలో హామీ ఇచ్చారు.

ధరల స్థిరీకరణ సాధనలో అన్ని రాజకీయ పార్టీలు, సంఘ సేవకులు సహకారం లోని అడిగిన వర్గాల క్రియాశీల సహకారం కోరి ఆయన విజ్ఞప్తి చేశారు.

నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల ఏర్పడిన పరిస్థితిపై పూనాదాన తీర్మానానికి సమాధానం చెబుతూ, ప్రస్తుతం చాలా ఎక్కువుగా వున్న స్థాయిలో ధరల పెరుగుదలను తగ్గించేయడానికి మాడుగ, ధరలను తగ్గించాలని వాణిజ్య, పారిశ్రామిక వర్గాలకు ప్రభుత్వం సూచించిందని శ్రీ ధారియా అన్నారు.

కేంద్ర బడ్జెట్ సమర్పణకు ముందు, ఆ సమ్మట కూడా సరసమైన ధరలకు సాధారణ స్థాయిలో సరఫరాలను కొనసాగించగలమని ఇటీవల తాను జరిపిన చర్చలలో వాణిజ్య పారిశ్రామిక వర్గాలవారు హామీ ఇచ్చారని ఆయన అన్నారు.

ధరల పెరుగుదలపట్ల నిత్యులు ఆందోళనతో ఆయన ఏకీభవించారు. ధరల పెరుగుదలను అరికట్టడానికి, నిత్యావసర వస్తువుల సరఫరాను మెరుగుపరచడానికి, గత రెండు నెలలుగా ప్రభుత్వం పెక్కు శాస్త్రీయ, దీర్ఘకాలిక చర్యలు గైకొన్నదని ఆయన వివరించారు.

రానున్న జనవరి నెల కాలంలో ప్రతి, అనరాలు, నూనె గింజలు, ఉత్పత్తి పెంపొందించడానికి ప్రభుత్వం తక్షణ కార్యక్రమం చేపట్టినదని ఆయన అన్నారు.

శ్రీ హెచ్. డి. మాలవీయ (కాంగ్రెస్) మరి ముగ్గురు ప్రవేశపెట్టిన తీర్మానంపై చర్చలో పాల్గొన్న నిత్యులు ధరల పెరుగుదలను అరికట్టవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రైల్వే బోర్డు సభ్యుల సంఖ్య 8కి తగ్గింపు

న్యూఢిల్లీ, జూన్ 11— పరిపాలనా సంస్కరణల పథకం సిఫారసులకు అనుగుణంగా రైల్వే బోర్డు సభ్యుల సంఖ్యను 13 నుంచి 8కి ప్రభుత్వం తగ్గించింది.

జోనల్ రైల్వేలకు, డివిజన్లకు ఇతోధికంగా అధికారాన్ని దత్తం చేయాలన్న సిఫారసును కూడా ప్రభుత్వం ఆమోదించినట్లు రైల్వే బోర్డు చైర్మన్ శ్రీ డి. వి. వారియర్ నేడిక్కడ తెలిపారు. రైల్వే బడ్జెట్‌పై పత్రికా ప్రతినిధులకు వివరిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

హైదరాబాద్‌లోని ఎయిర్ ఫోర్స్ అకాడమీలో జరిగిన స్నాతకోత్సవంలో ప్రథమునుడుగా వచ్చిన పైలట్ ఆఫీసర్ బి ఎస్. ఉన్ని కృష్ణన్‌కు "నవనగర్ ఖడ్గాన్ని" బహూకరిస్తున్న గవర్నర్ శ్రీమతి శారదా ముఖర్జీ

రెండవ నివేదికను తార్కుండే కమిటీ ప్రకటించే సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

న్యూఢిల్లీ, జూన్ 11— ఆంధ్రప్రదేశ్‌లో పోలీసు కస్టడీలో నక్సలైట్ హత్యలపై తాను నేకరించిన సమాచారంలో మరికొంత భాగాన్ని తార్కుండే కమిటీ ప్రకటించగలదని తెలుస్తున్నది.

మాజీ న్యాయమూర్తి శ్రీ తార్కుండే అధ్యక్షతన ఈ పౌరహక్కుల కమిటిని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఏర్పాటు చేశారు.

సంఘర్షణల పేరిట జరిగిన ఈ హత్యోదంతాలపై తాను సేకరించిన సాక్ష్యాధారాలను సవివరంగా తమ ప్రథమ నివేదికలో ఈ కమిటీ కేంద్ర హోంమంత్రి శ్రీ జైల్ సింగ్‌కు సమర్పిస్తూ అధ్యయనం కమిషన్‌ను నియమించాలని సూచించింది.

రామనర్సయ్య ప్రభృతుల మృతిపై మేజిస్ట్రేట్ దర్యాప్తు

హైదరాబాద్, జూన్ 11— నక్సలైట్ నాయకులు శ్రీ రామనర్సయ్య, శ్రీ కొనకి రామరెడ్డి మరి ఇద్దరు పోలీసులతో సంఘర్షణలో మరణించిన ఉదంతంపై మేజిస్ట్రేట్ దర్యాప్తు జరుగుతున్నదని, మరి 10 రోజులలో ముగుస్తుందని అధికారి పూర్వకంగా ఇక్కడ తెలియవచ్చింది.

శ్రీ రామనర్సయ్య ప్రభృతులను పోలీసు కస్టడీలో కాల్చి చంపారని, దాని సంఘర్షణలో మరణించారనడం దగా అని తార్కుండే కమిటీ తమ తొలి నివేదికలో పేర్కొన్నది.

పార్వతీపురం నుంచి కోరాపుట్‌కు రైలుమార్గం

—సర్వే జరుగుతున్నట్టు మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 11— కేరళ, తమిళనాడులలో తిరునల్వేలి-త్రివేండ్రం-కన్యాకుమారి రైలుమార్గం, ఉత్తర బీహార్‌లో సమస్తిపూర్-బరౌనీ-సహర్సా మార్గం, ఒరిస్సాలో జయపురం-బస్తాపాలి రైలుమార్గం, ఆంధ్రప్రదేశ్‌లో నడికుడి-బీబీనగర్ మార్గం, మహారాష్ట్రలో వనిదానక్ మార్గం, ఉత్తర ప్రదేశ్‌లో ఛాందర్, పహనాపూర్ రైలుమార్గం, పశ్చిమ బెంగాల్‌లో హౌరా-అంద మార్గం, కర్నాటకలో హాసన్-మంగళూరు రైలు మార్గం నిర్మాణ కార్యక్రమాన్ని త్వరితగతిన చేయడం జరుగుతుందని శ్రీ దండవతే అన్నారు.

పార్లమెంటులో రైల్వే బడ్జెటును ప్రతిపాదిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

ఒరిస్సాలో జాజ్పూర్ నుంచి పారాదీప్ వరకు, కోరాపుట్ నుంచి పార్వతీపురం వరకు, రాజస్థాన్‌లో బికనీర్‌నుంచి ధాలు సర్ వరకు, జమ్మూ కాశ్మీర్‌లో జమ్మూనుంచి ఉద్ధంపూర్ వరకు, బీహార్‌లో రాంచీ రోడ్డు నుంచి కొడెర్మా వరకు, మండెర్ హరీ నుంచి వైద్యనాథం వరకు, మహారాష్ట్రలో అమరావతి నుంచి వర్ధా వరకు మరి ఎడు రైలు మార్గాల నిర్మాణానికి సర్వే జరుగుతున్నట్టు మంత్రి చెప్పారు.

రాష్ట్రపతి అభ్యర్థిత్వంపై చర్చలు ఎవరు ప్రారంభించాలి?

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 11— అధికార పార్టీకి, ప్రతిపక్షంలోని కాంగ్రెసుకు ఆమోదయోగ్యమైన రాష్ట్రపతిని ఎన్నుకోడానికి చర్చలను ఎవరు మొదట తీసుకొంటారు?

విన్నవదియం ఇక్కడ పత్రికాగోష్ఠిలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ఆ ప్రశ్న వేశారు.

ప్రమఖులు మాదిరిగానే అధికారపార్టీ ప్రతిపక్షం మధ్య సంప్రదింపుల తదుపరి రాష్ట్రపతిని ఎన్నుకోవడం గురించి అడిగిన ప్రశ్నకు, చర్చలను ఎవరు ప్రారంభించాలి అని శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎదురు ప్రశ్న వేశారు.

సంప్రతింపులు ప్రారంభించే బాధ్యత కాంగ్రెసుపై లేదన్న భావాన్ని ఆయన పరోక్షంగా కలిగించారు.

విజయవాడ డి.ఎస్.పి. శ్రీరామచంద్రుడుబదిలీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జూన్ 11— విజయవాడ పట్టణ డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ వాడ్రేవు రామచంద్రుడు బదిలీ అయ్యారు. స్వయం డి. ఎస్. పి. గా మూడేళ్ళు పనిచేశారు శ్రీ రామచంద్రుడు విజయవాడ కార్యస్థానంగా వున్న నక్సలైట్ విభాగం డి. ఎస్. పి. గా నియమితులయ్యారు. నక్సలైట్ డి. ఎస్. పి. గా వున్న శ్రీ కొమ్మినేని వెంకటేశ్వర్లు పట్టణ డి.ఎస్.పి.గా శ్రీ రామచంద్రుడు స్థానంలో నియమితులయ్యారు.

సామాన్య ప్రజలలో ధర్మ కర్తృత్వ విధానం ప్రచార ఆవశ్యకత

—శ్రీ జయప్రకాశ్ నారాయణ్ వివరణ

బొంబాయి, జూన్ 11— ప్రజలకు విధించిన నష్టపరిహారాలను వసూలు చేయడం ద్వారా, ధర్మకర్తృత్వ విధానాన్ని సామాన్య ప్రజల స్థాయికి తీసుకు వెళ్ళి దానిని వారు ఆమోదించే విధంగా వ్యాప్తి చేయవలసి వుంటుందని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ విజ్ఞప్తి చేశారు.

శ్రీ వాడిలాల్ లల్లుభాయ్ మెహతా రచించిన "రిహాబిలిటేట్ థ్రూ ట్రస్టీషిప్" ('ధర్మకర్తృత్వం ద్వారా సమానత్వం') అనే గ్రంథాన్ని శ్రీ జయప్రకాశ్ నేడిక్కడ విడుదల చేసిన సందర్భంగా, పై విజ్ఞప్తి చేశారు. సమాజ నిర్మాణానికి, ముఖ్యంగా ఆర్థిక రంగంలో, ధర్మకర్తృత్వ విధానం అత్యంత విశిష్టమైన మార్గమని తాను భావిస్తున్నట్టు శ్రీ జయప్రకాశ్ పేర్కొన్నారు.

అయితే, దానిని అమలు జరపడం ఎలా అనేదే సమస్య అని ఆయన అన్నారు.

పెట్టుబడిదారీ విధానం, కమ్యూనిజం ఏ దేశ ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి సమర్థమైనవికావని ఆయన అన్నారు. బరోపా ఖండంలోని కొన్ని చిన్న దేశాలలో విజయవంతమైనప్పటికి, ఇండియా వంటి పెద్ద దేశానికి పాశ్చాత్యం కూడా అనుకూలమైనది కాదని ఆయన అన్నారు.

సమాజంలోని అన్ని వర్గాలవారికి సంతృప్తిదాయకమైనదే పరిపూర్ణ పరిష్కార మార్గమని,- ధర్మకర్తృత్వ విధానమే ఇందుకు సమర్థమైన ఒకేఒక మార్గమని ఆయన అన్నారు. తమ వృత్తి నైపుణ్యానికి, తమ స్వంత వనరులకు ధర్మకర్తలైన కార్మికులకు, యజమానులకు కూడా ఈ విధానం ఒక రీతిగా వర్తిస్తుందని ఆయన అన్నారు.

రాష్ట్రంలో 33 మంది నక్సలైట్ ఖైదీల విడుదల

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 11— ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఉగ్రవాదులైన 33 మంది నేరస్తులు శిక్షకాలాన్ని తగ్గిస్తూ, వారిని విడుదలచేయాలని రాష్ట్ర ప్రభుత్వం నేడు ఉత్తర్వులు జారీచేసింది.

అనేక నేరాలక్రింద వీరిలో చాలా మందికి ఆజీవ దండనత్వరాలమంది యావజ్జీవ పైదువరకు శిక్షలు విధించడం జరిగింది.

విడుదలైన నవరిలో తురంగిముఖలింగం, బద్దిన కార్యరి, పొందల లక్ష్మీనారాయణ, మడుడి నరహరి, నిమ్మక కిష్టయ్య, బద్దిన మంగయ్య, నిమ్మక పుక్కయ్య, ముటిక జరవయ్య, లందా అప్పలస్వామి గుండుపల్లి జోగులు, ముదుపల్లి నాయకన్న, అంటిబోలకం, బైసానోజమ్మి, బద్దిన దొలాయ్, పై. చిన్నపరెడ్డి, మామిడి వాగేశ్వరరావు, కొడెం లింగయ్య, కొంటి పొన్నయ్య, వి. అర్చిరాయ్, వి. బోమలు, వి. కారాతండ్, బత్తుల శివరామరెడ్డి, హేమచంద్ర పాణిగ్రాహి, ఎస్. వీరబ్రహ్మం, నరవ బలియాలన్న, అరిక దేవాదు, కొండగొర్రి నింకన్న, బొగిడి ఆనంద్, గట్టాపెడయ్య, ఎస్. అప్పన్న, ఎస్. పోలయ్య, మజ్జి కనకయ్య, ఆర్. కాకాలు ఉన్నారు.

కేంద్రప్రభుత్వంతారీచేసిన మార్గదర్శక సూత్రాలకు అనుగుణంగా పై నేరస్తులలో కొందరిని విడుదలచేయడం జరిగింది.

ఇంతేకాక, ఇప్పటికే తగినంత ఎక్కువ కాలం శిక్ష అనుభవించినవారు తమంత తాము పునరావాసాన్ని కల్పించుకోవడానికి, సామాన్య జీవితాన్ని గడపడానికి వీలుగా పై నేరస్తులను విడుదలచేయడం జరిగింది.

"రాజకీయ కుట్రలకు న్యాయమూర్తుల బలి"

జడ్జీల బదిలీలపై జస్టిస్ శ్రీ ఓబులరెడ్డి విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 11— "ఆంధ్రప్రదేశ్ ముగ్గురు హైకోర్టు జడ్జీల బదిలీ కావడానికి కేంద్ర మాజీ మంత్రి శ్రీ కృష్ణ మేనన్ కారణం. దేశంలో తరతరా పోల్లు 16 మంది జడ్జీల బదిలీ విషయంలో కూడా అలాగే జరిగింది.

బదిలీలకు గురైన జడ్జీలు ఇప్పటికీ "మీసా"లో వున్నట్లే భావిస్తున్నారు. వీరు చేసిన నేరం ఏమిటో వారేమైనా దోషాలు చేసి ఉంటే, ఉన్నత స్థాయి న్యాయ సంస్థను వేసి విచారణ జరిపి, వారిని శిక్షించాలి. తొలగించాలి. అంతేకాని రాజకీయ కుట్రలకు జడ్జీలను బలిచేయరాదు" అని గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ వి. ఓబులరెడ్డి నేడు తీవ్రంగా విమర్శించారు.

కడచిన ఎప్రిల్ రెండవ తేదీన తాను ప్రధాని శ్రీ మొరార్జీతో మాట్లాడినప్పుడు, అత్యయిక పరిస్థితికి పూర్వపు స్థితిని కల్పిస్తానని ఆయన హామీ ఇచ్చినా, ఇంతవరకు అందుకు సంబంధించి ఏమి జరగలేదని శ్రీ ఓబులరెడ్డి విచారం వెలిబుచ్చారు.

దేశంలో మొత్తం 43 మంది జడ్జీలను బదిలీచేయాలని ప్రతిపాదన రాగా, వారిలో 16 మందిని బదిలీచేశారని, వీరిపై దోషులనే ముద్ర ఇంకా అలాగే వున్నదని శ్రీ ఓబులరెడ్డి ఎంతో ఉద్వేగంతో పేర్కొన్నారు. ఈ రాజకీయ కుట్రలో భాగస్వాములైన జస్టిస్ రేమ. కేంద్ర న్యాయ శాఖ మాజీ మంత్రిని అభిశంసించాలి. ("ఇంపీచ్" చేయాలి) అని కూడా ఆయన అన్నారు.

శ్రీ వి. జగన్మోహనరెడ్డి సన్మాన సందర్భంగా ఇక్కడి బార్ అసోసియేషన్‌లో శ్రీ ఓబులరెడ్డి కలిత రూపంలో వున్న తన ప్రసంగాన్ని చదివి వినిపిస్తూ, మధ్యలో ఆపి, ఈ విషయం చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ వి. జె. దివాన్ బదిలీ విషయం ప్రస్తావించి, తాను కొన్ని విలువలకు కట్టుబడి వ్యవహరించామని, అందువల్లనే బదిలీకి గురైన 16 మందిలో ఒకరుగా తాను ఎన్నికకావడం అదృష్టంగా భావిస్తున్నామని ఆయన అన్నారు.

రాష్ట్ర గవర్నర్ శ్రీమతి శారదాముఖర్జీ శ్రీ జగన్మోహనరెడ్డి చిత్రపటాన్ని ఆవిష్కరించారు. న్యాయపు గురించి మాట్లాడే వారిలో కొద్దిమంది మాత్రమే దానిని ఆచరణలో పెట్టగలరని అని అన్నారు.

జస్టిస్ అవుల సాంబశివరావు కూడా ప్రసంగించారు. జస్టిస్ వర్రీ ఉదీన్ అహ్మద్ స్వాగతం చెప్పారు. డాక్టర్ పి. శివారెడ్డి సన్మాన పత్రం చదివి వినిపించారు ప్రొఫెసర్ జి. పి. వి. సుబ్బారావు వందన సమర్పణ కావించారు.

తనకు జరిగిన సన్మానానికి శ్రీ జగన్మోహనరెడ్డి ఉద్వేగభరితమైన సమాధానం చెబుతూ, కడచిన కొద్ది సంవత్సరాలలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు.

గుంటూరు జనతా పార్టీలో అసంతృప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, జూన్ 11— నేటి పాయంత్రం ఇక్కడ జిల్లా జనతా పార్టీ అధ్యక్షులలో జరిగిన వియోజక వర్గాలవారి జనతా పార్టీ సమీక్షలకు, కమ్యూనిస్టు నాయకులు తమ అసంతృప్తిని వెలిబుచ్చారు.

శ్రీ ఇడుకుపాటి గోవిందరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సర్వశ్రీ బాగర్లమూడి చంద్రమౌళి, లీమిరెడ్డి మల్లారెడ్డి, బాసిరెడ్డి, శివరామకృష్ణారెడ్డి, డాక్టర్ కె. నరసింహారావు, సాంబశివరావు, చంద్రమౌళి ప్రభృతులు పాల్గొన్నారు.

వియోజకవర్గాల వారిగా పార్టీ పనితీరు, రాజకీయ విషయాలను గురించి చర్చించ సమావేశం జరపడానికి తీర్మానించారు. కమ్యూనిస్టులు ఏర్పాటుచేసే ఈ సమావేశాలకు ఎరికోలు కలిగిన కూడా హాజరౌతారు.

ఆయా వియోజకవర్గాలలో క్రింద పేర్కొన్న తేదీలలో బద్దిన గ్రామాలలో సమావేశాలు జరగగలవని కార్యదర్శి శ్రీ రామారావు ప్రకటించారు. గురువారం 12వ తేదీ, నిరవధావు పేట, విమ కొండ, మాచర్ల, మంగళగిరి తెనాలి, వేమూరు, పొన్నూరు, గుంటూరు (1)— 19 వ తేదీ, డుగ్గిరాల, కూచినపూడి, రేపల్లె, వత్తిపాడు, తాడికొండ 24 వ తేదీ.

గుంటూరు (2) 20 వ తేదీ, బాపట్లలో పేట, బాపట్ల 21 వ తేదీ, వత్తెనపల్లి 22 వ తేదీ, పెదకూరపాడు 23 వ తేదీ.

విజయవాడ స్టేషన్ అభివృద్ధికి 6 లక్షలు

భద్రాచలం నుంచి మంగూరు వరకు 52 కిలోమీటర్ల దూరంగల ఈ కొత్తరైలు మార్గం నిర్మాణానికి ఏడుకోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. ప్రస్తుత సంవత్సరంలో ఒక కోటి రూపాయలను కేటాయించారు.

విజయవాడ, గూడూరు విద్యుదీకరణ పథకానికి 6.10 కోట్లు. బీబీనగర్, నడికుడి రైలు మార్గానికి ఒక కోటిరూపాయలు ఈ బడ్జెట్‌లో కేటాయించారు.

విజయవాడ రైల్వే స్టేషన్‌లో బుకింగ్‌లు, విచారణ కౌంటర్లు, విశ్రాంతి, రిజర్వింగ్ గదులు తదితర సౌకర్యాల అభివృద్ధికి ఈ సంవత్సరం ఆరు లక్షల రూపాయలు కేటాయించారు.

రామవరప్పాడు, విజయనూరుల మధ్య ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి మూడులక్షలు కేటాయించారు. సికింద్రాబాద్ డివిజనులోని మౌలాలి, వసన్‌నగర్ స్టేషన్లమధ్యనిర్మించతలపెట్టిన కొత్త రైలుమార్గంలో స్థలం సేకరణకు ఈ బడ్జెట్‌లో ఎనిమిది లక్షల రూపాయలను కేటాయించారు.

కర్నూల్ ఆనంద్ కేసు దర్యాప్తు సి.బి.ఐ.చే స్వీకారం

న్యూఢిల్లీ, జూన్ 11— శ్రీ వంగవీటి గాంధి మామ కర్నూల్ ఆనంద్ మృతికి సంబంధించిన దర్యాప్తును సి. బి. ఐ. చేపట్టింది.

ఇకపై ఈ కేసు దర్యాప్తును సి.బి.ఐ.కి అప్పగించాలని ఢిల్లీ నగరపాలక సంస్థ నిర్ణయించింది. కేంద్ర హోంశాఖ దానిని ఆమోదించింది.

సి.బి.ఐ. అధికారులు ఎండనే రంగంలో ప్రవేశించారు.

వాణిజ్య వర్గాలహర్షం

న్యూఢిల్లి జూన్ 11— రైల్వే మంత్రి శ్రీ మధుదండవతే నేడు లోక్‌సభలో ప్రతిపాదించిన రైల్వే బడ్జెటు "కొత్త పైబరి" కలిగిన్నదని భారత వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమాఖ్య ఉపాధ్యక్షులు శ్రీ ప్రవీణ్‌చంద్ వి. గాంధి కొనియాడారు.

రైల్వేల నిర్వహణకు సంబంధించి "ప్రమేణా సుస్థిరమైన పురోగతి పాదనకు" ఈ బడ్జెట్‌లో హామీ లభిస్తుందని ఆయన అన్నారు.

"జనతా" బడ్జెట్

బొంబాయి, జూన్ 11— దూర ప్రయాణీకులకు ఇతోధిక సౌకర్యాల కల్పన, ఫ్లాట్‌ఫారం టికెట్ ధరిడు తగ్గింపు మొదలైన రైల్వే బడ్జెట్‌లో ప్రతిపాదనలు హర్షించదగినవని మహారాష్ట్ర జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పవనకుమార్ భగవర్ ప్రకటించారు.

"జనతా బడ్జెట్"ను ప్రతిపాదించినందుకు రైల్వే మంత్రిని ఆయన అభినందించారు.

ఉత్పాదక శక్తి పెంపుదలకు చర్య

మద్రాసు, జూన్ 11— రైల్వే ప్రయాణీకుల భద్రత రవాణా రేట్ల విషయమై పరిశీలన సంఘం కీలకమైనదిగా పరిగణించడం హర్షదాయకమైన విషయమని ఆంధ్ర వాణిజ్య మండలి (మద్రాసు) అధ్యక్షుడు శ్రీ పి ఆర్. శక్తివేల్సంం రైల్వే బడ్జెట్‌ను కొనియాడారు.

రైల్వే ఉద్యోగులసహకారంతో ఉత్పాదక శక్తి పెంపుదలకు పథకాలను రూపొందించడం కూడా సరియైన చర్య అని ఆయన ప్రశంసించారు.

వాణిజ్య, పారిశ్రామిక వర్గాలకు హర్షదాయకం

ప్రయాణీకుల భద్రత, రవాణా రేట్లలో హెచ్చింపు లేకపోవడం వల్ల రైల్వే బడ్జెటు వాణిజ్య, పారిశ్రామిక వర్గాలకు రెండంటికి హర్షదాయకమైనదని మద్రాసు, దక్షిణ భారత వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ ఎ ఎల్. అన్నమలై అభివర్ణించారు.

సోషలిస్ట్ బడ్జెట్

సౌకర్యాల కల్పన విషయంలో మొదటి తరగతి ప్రయాణీకులకంటె రెండవ తరగతి ప్రయాణీకులకు ప్రాధాన్యం ఇవ్వడంవల్ల రైల్వే బడ్జెట్ అనధికార "సోషలిస్ట్ బడ్జెట్" అనదగినదయ్యింది. ప్రయాణీకులు, సరకు రవాణాదార్ల సంఘం అధ్యక్షుడు శ్రీ హెచ్. ఎస్. త్రివేది అభిప్రాయపడ్డారు.

బొంచీలు కలవు

మీ (మీ) ఇందిరా గ్రూపు 7 వ డ్రా 12-6-77 న హైదరాబాద్‌లో అబిడ్స్‌లోని యూనిట్ హౌస్ నందు తీయబడుతుందని తెలియచేయుటకు సంతోషిస్తున్నాము. నిన్నటిందరూ ఇదే ఆహ్వానముగా భావించవలసినదిగా కోరుతున్నాము.

7 వ, 8 వ బాయిదాసొమ్ము మా ఆఫర్ పత్రం ఎజెంట్లకు లేక M.O ద్వారాగాని చెల్లించండి. M.O. చేయువారు పోస్టల్ వెంకట్ చేయవలసినదిగా కోరుతున్నాము.

మా విశ్వేశ్వరా గ్రూపులో నేడు 25/-లు చెల్లించి మెంబరుగా చేరి పిమ్మట పదుతూన్న బహుమతులను పొందుట జరుగుతుంది.

రు 100/-లకే మనగా మోపెడ్ కావాలంటే మా వుమన్ గ్రూపులో మెంబరుగా చేరండి.

అన్ని ప్రాంతాలలోను ఏజెంట్లు, డెవలప్‌మెంట్ ఆఫీసర్లు కావలెను.

గౌతమీ సేవింగ్స్ & ఫైనాన్స్ ప్రై. లిమిటెడ్.

పి. బి. నెం. 27, గాంధీచౌక్-తెనాలి.

గుజరాత్ సేవింగ్స్‌కు

తమ స్వంత గ్రామం-పట్టణంలోనే ఆకర్షణీయమైన కమీషన్ మరియు బోనసుపై పూర్తి-పాక్షిక సమయంలో పనిచేయుటకు 2000 మంది ఏజెంట్లు కావలెను.

ఉద్యోగులు — నిరుద్యోగులు — వ్యాపారస్థులు గుజరాత్ సేవింగ్సుకు చెందిన సమీప శాఖలో గాని దిగువ వారివిగాని సంప్రతించవచ్చును.

గుజరాత్ సేవింగ్స్

అంధ్రప్రదేశ్ బ్రాంచీలు :

1] 6-1-751. బ్యాంక్ స్ట్రీట్. కోటి. బాత్ హోటల్ ఎదురుగా. హైదరాబాదు-1. ఫోన్ 58706
2] గాంధినగర్. కొట్నూరి బిల్డింగు. వీరేంద్రరోడ్, విజయవాడ-3. ఫోన్ 72152
3] 46-22-6. పడమైన. స్టేషన్‌రోడ్ విశాఖపట్నం-530016
4] 1-6-51 మార్కెట్‌రోడ్. క్లాక్ టవర్ దగ్గర. జగిత్యాల (పోస్టు) కరీంనగర్ జిల్లా
5] దాక్టరు మజేదార్స్ క్లినిక్. గాంధీ చౌక్. నిజామాబాద్.
6] 1-6-59 కాస్త్రీరోడ్. కరీంనగర్
7] రాష్ట్రపతి రోడ్. గాయత్రి బిల్డింగ్ పర్లాంది
8] 3-8-27 షా బజార్. మహబూబ్ నగర్
9] డో. నెం. 23 11-40 నేరెళ్ళ బిల్డింగు. ఏలూరు బజారు. గుంటూరు-3
10] 18/177నెహ్రూరోడ్. కర్నూల్
11] 8.24 151. కె.పి.పి బిల్డింగ్. మెయిన్‌రోడ్డు. రాజమండ్రి.
12] 71. ఆంధ్రలోక్ బిల్డింగు. 111 పరోటివిదేవిరోడ్డు కోఠిమండలి ఎదురుగా. సికింద్రాబాద్-500 003
13] పి. ఆర్. రావు బిల్డింగు. మెయిన్ బజారు. కాకినాడ.
14] పి. వి. ఎస్. మానవన్. శేషా విరాస్ వీధి ఒత్తూరు.
15] బస్టాండు వద్ద. పి.ఓ. విర్మల్.
16] 21/186 స్వకార్ పకీర్‌పాహెడ్ వీధి కడప.
17] 37-1-298 బ్రాంకురోడ్డు. ఒంగోలు.
18] శంకర్ కవన్. రింగురోడ్డు శ్రీకాకుళం.
19] 7-142, ప్రకాశరోడ్డు. అనంతపూర్
20] 15. జె. వి. ముప్పవరి బిల్డింగ్స్ బ్రాంకురోడ్డు. నెల్లూరు.
21] 5. షేడమీద — అన్నపూర్ణా మార్కెట్. జగదంపురం.
22] 8-3-61. సుందర్‌టాకీస్ రోడ్. మందరభవన్. అమ్మం. 507001.

హెచ్. ఓ. 518 కలాంజేవి రోడ్, బొంబాయి — 400002 (మూడవ అంతస్తు)

ఇండియా అంతటా బ్రాంచీలు కలవు

డిస్మిస్‌అయిన ఉద్యోగుల పునర్నియామకం

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, జూన్ 11— ఎన్. జి. ఓ.ల సంఘం రజతోత్సవాలను నేడిక్కడ ప్రారంభిస్తూ, రాజ్యాంగం 311 (2).(సి). క్రింద బర్తరఫ్ అయిన ఉద్యోగులందరిని తిరిగి చేర్చుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు హామీ ఇచ్చారు.

గడువు కంటె ముందే రిటైర్ చేసిన ఉద్యోగులను తిరిగి నియమించే విషయం ప్రభుత్వం పునఃపరిశీలించగలదని కూడా ఆయన హర్షధ్వానాలమధ్య ప్రకటించారు.

లూథర్‌కింగ్ హంతకుడు జైలునుంచి పరారి

పెట్రాన్, జూన్ 11— నీగ్రో పౌరహక్కుల ఉద్యమం నాయకుడు మార్టిన్ లూథర్ కింగ్‌ను హత్యచేసిన నేరంపై కారాగార శిక్ష అనుభవిస్తున్న హంతకుడు జేమ్స్ ఎరల్ రే నిన్న రాత్రి జైలునుంచి పారిపోయాడు. ఆయన వెంట మరి అయిదుగురు ఖైదీలుకూడా తప్పించుకుపోయారు. పోలీసులు ఎంతగా గాలిస్తున్నా ఆయన ఆచూకీ ఇంతవరకు తెలియలేదు

బెంగాల్‌లో ప్రశాంతంగా ప్రథమ పట్టం పోలింగ్

కలకత్తా, జూన్ 11— బెంగాల్‌లోని 294 లోను 156 శాసనసభ నియోజకవర్గాలలో పోలింగు నేడు దాదాపు ప్రశాంతంగా ముగిసింది.

మూడుచోట్ల ఉపాకాయలు విపరదం, రెండుచోట్ల దొంగ ఓట్లవేసే యత్నాలు మినహా మరే సంఘటనలు లేవు. కలకత్తాలోను ఇతరచోట్ల మొత్తం 75 మందిని అరెస్టు చేశారు.

ఏడు జిల్లాలలోని 156 నియోజకవర్గాలలో జరిగిన పోలింగ్‌లో 140 లక్షల మంది ఓటర్లు వున్నారు. పోలింగ్ 40 నుంచి 45 శాతం వరకు పెరిగింది.

ఈ నియోజకవర్గాలలో 828 మంది అభ్యర్థులు పోటీచేశారు.

సెంట్రల్ కలకత్తాలో జనతా పార్టీ అభ్యర్థి ఎయిమిస్తున్న జీప్‌పై ఎవరో బాంబు విసరగా అది గురితప్పి దారినవెళ్ళేవారిపై పడినది. ఆ వ్యక్తి గాయపడ్డాడు.

జూన్ 14న బిహార్‌లో 40 స్థానాలలో ఓట్ల లెక్కింపు

పాట్నా, జూన్ 11— బిహార్‌లో జూన్ 14 వ తేదీన 40 నియోజకవర్గాలలో ఓట్ల లెక్కింపు జరుగుతుంది మరి 283 స్థానాలలో లెక్కింపు 15 వ తేదీన, మిగిలిన 79 స్థానాలలో 16వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

కాశ్మీర్ ఎన్నికల కొట్లాటలో 100 మందికి గాయాలు

—పెక్కుచోట్ల అపారంగా ఆస్తి నష్టం

శ్రీనగర్, జూన్ 11— షేక్ మహమద్ అబ్దుల్లా అభిమానులు, వ్యతిరేకుల మధ్య జరిగిన తీవ్ర సంఘర్షణలవల్ల, శ్రీనగర్ నుంచి అనంత్‌నాగ్ వరకు 55 కిలోమీటర్ల పొడవైన రహదారిపై గల మిగిలిన ప్రదేశాలు తీవ్ర విధ్వంసకాండకు గురి అయినవి.

మరణించిన 100 మంది గాయపడ్డారు. అందులో 10 మంది స్థితి ప్రమాదకరంగా వున్నది. 50 జీపులు ధ్వంసమైనాయి. ఇక్కడికి 32 కిలోమీటర్ల దూరంలోని అనంతవీరంలో దహనకాండ జరిగింది.

మాజీ రెవెన్యూ మంత్రి మీర్జామహమద్ అఫ్జల్ బేగ్‌తో పాటే చేస్తున్న జనతా పార్టీ నాయకుడు డాక్టర్ అబ్దుల్ మజీద్‌కు మద్దతుగా అనంతనాగ్‌లో బహిరంగసభలో ప్రసంగించడానికై అలామి ఎక్షన్ కమిటీ చైర్మన్ మీర్వాయిజ్ మహమద్‌ఫరూక్ రావడంతో అల్లర్లు ప్రారంభమైనాయి. అక్కడ మంచి ఆయన ప్రక్కనే వున్న పహల్‌గామ్‌లో జనతాపార్టీకి మద్దతుగా సభలో ప్రసంగించడానికై వెళ్ళారు.

అనంతనాగ్ మంచి 50 జీపులు, 50 ట్రాక్టర్లలో అలిమామలు మీర్వాయిజ్ వెంట వెళ్ళారు. శ్

జడ్చర్ల సమితిలో అధిక దిగుబడి వరిసాగు ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మహబూబ్‌నగర్ జూన్ 12— ఇటీవల ఇక్కడకు 16 కిలోమీటర్ల దూరాన జడ్చర్లలో సమితికి చెందిన పంచాయతీల సర్పంచుల సమావేశం జరిగింది. సమావేశానికి రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ వై. నరసిరెడ్డి అధ్యక్షత వహించారు. హైబ్రిడ్ రకాల వరిని 1,500 హెక్టార్లలో, హైబ్రిడ్ తొన్నలను నాలుగు వందల హెక్టార్లలో, అముదాలను 3,600 హెక్టార్లలో పండించడానికి వారు నిర్ణయించారు.

మహబూబ్‌నగర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ

మహబూబ్‌నగర్, జూన్ 12— జిల్లాలోని ప్రముఖ వ్యాపార కేంద్రమైన జడ్చర్లలో ఇటీవల జిల్లా ఆర్యవైశ్య మహాసభ జరిగినది. సభకు ఎం.ఎల్.ఎ. శ్రీనందారం వెంకటయ్యగుప్త అధ్యక్షత వహించారు. ఎం. ఎల్. సి ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభాధ్యక్షులు శ్రీ కె. రోశయ్యగుప్త సభను ప్రారంభించారు.

ముఖ్య అతిథులుగా సర్వశ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, దాసం రామస్వామి, సోమ వెంకటేశ్వరరావు, జూలూరు వీరేశలింగం పంతులు బాలసరస్వత్యా, ఎలూరు దుర్వాసులు కొత్త శేషులు, కె. బాలస్వామిగుప్త, దుగ్గిసెట్టి వెంకటయ్యగుప్త, జి. లక్ష్మణస్వామి వెంకటేశ్వరరావు ప్రభృతులు పాల్గొన్నారు.

శ్రీ కె. వి. ఎస్. గౌడ్ సభకాన్ని అలంకరించారు. శ్రీ మాణిక్యం స్వాగతం పలికారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ గుర్జా విశ్వనాథం ముఖ్యాతిథులను పరిచయం చేశారు.

మహబూబ్‌నగర్‌లో విద్యార్థుల శిబిరం

మహబూబ్‌నగర్, జూన్ 12— ఇటీవల స్థానిక జనరల్ హాస్పిటల్ ఆవరణంలో ఎన్.సి.సి పాయం కళాశాల అధ్యాపక విద్యార్థుల సేవాశిబిరాన్ని ఏర్పాటుచేశారు. శిబిరానికి కెమిస్ట్స్. డ్రగ్గిస్టు అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఎన్. తంద్రయ్య అధ్యక్షత వహించారు. ఉస్మానియా యూనివర్శిటీ జాతీయ సేవా కార్యక్రమం కోఆర్డినేటర్ డాక్టరు బాబూరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

కార్యక్రమం అర్థనైజర్ శ్రీ శుభాకర్ 50 మంది విద్యార్థులు. అయిదుగురు ఇతర ఉపాధ్యాయులు పాల్గొంటున్నారని తెలిపారు.

డివిజనల్ పారెస్టు ఆఫీసర్ శ్రీ భాస్కర్ రావు తొలిరోజు పెండలానికి కావలసిన మొక్కలను నరుకుట చేశారు.

వ్యవసాయ శాఖ డివ్యూటీ డైరెక్టరు శ్రీ వి. సత్యయ్య, మునిసిపల్ కమిషనర్ శ్రీ డి. వెంకటేశ్వరరావు ఇందులో పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్ శ్రీ జరక్సింగ్ తాహార్ తొలుత స్వాగతం పలికారు. వైద్యశాల సూపరింటెండెంటు శ్రీ సి. వాసారావు పాల్గొన్నారు. కుమారి ఎం. అంజనాదేవి వందన సమర్పణం చేశారు.

ఏడవ తరగతి ఫలితాలు

మహబూబ్‌నగర్, జూన్ 12— కడచిన ఏప్రిల్‌లో జరిగిన ఎనిమిదవ తరగతి ఉమ్మడి పరీక్షకు 9,757 మంది విద్యార్థులు హాజరు కాగా వారిలో 7,499 మంది ఉత్తీర్ణులయారని, మొత్తం మీద పరీక్షలో 76.9 శాతం వున్నదని మహబూబ్‌నగర్ జిల్లా విద్యాధికారి శ్రీ డి. శ్రీధర్ తెలిపారు.

మసీదుల నిర్మాణం

మహబూబ్‌నగర్, జూన్ 12— ఇటీవల అఖిల భారత ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షులు భారీ హఫీజ్ మౌలానా జామీల్ ఖాసిమ్ స్థానిక వక్ఫ్ కాంప్లెక్స్ పరిసరాన లక్ష రూపాయల వ్యయంతో నిర్మించనున్న మసీదుకు శంకుస్థాపన చేశారు.

పాత ఊరులో వున్న జామా మసీద్ భవన పునరుద్ధరణకు, విస్తరణకు కూడా ఆయన శంకుస్థాపన చేశారు.

రాష్ట్ర అటవీ శాఖ మంత్రి, వక్ఫ్ బోర్డు అధ్యక్షులు శ్రీ ఇబ్రహీం అలీఅన్సారీ అధ్యక్షత వహించారు.

పాట కచేరి

మహబూబ్‌నగర్, జూన్ 12— స్థానిక త్యాగరాజ గాన సభవారు ఇటీవల మునిసిపల్ టౌన్‌హాల్‌లో శ్రీ ఎం. ఎస్. బాలమురళీకృష్ణ గాత్ర కచేరిని ఏర్పాటుచేశారు.

శ్రీ కమలాకరన్ మృదంగం, శ్రీ టి. పాన్నారావు వయొలిన్, శ్రీ ఎన్. వెంకట గోపాలన్ తంబురాతో సహకరించారు.

గాన సభాధ్యక్షులు శ్రీ వి. గోపాలన్ ముఖ్య అతిథి కె.వి. సుబ్బారావుకు ప్యాగలం సమర్పించారు. ఆయన కళాకారులను సన్మానించారు. కార్యదర్శి శ్రీ సూర్యనారాయణ కళాకారులను పరిచయం చేశారు.

రాష్ట్రంలో ఉర్దూ రెండవ అధికారభాష

జగిత్యాలలో రిలే నిరాహార దీక్షలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కరీంనగర్, జూన్ 12— రాష్ట్రంలో ఉర్దూ రెండవ అధికార భాషగా ఏర్పాటు చేయాలని కరీంనగర్ విద్యార్థి జగిత్యాలలో గత అయిదు రోజులుగా రిలే నిరాహార దీక్షను కొనసాగిస్తున్నారు.

కావలి

ఇటీవల నెల్లూరుజిల్లా కావలి తుపాన్ నగరంలో మునిసిపాలిటీవారు ఎడు వేల రూపాయల వ్యయంతో కట్టించిన రేడియో రూమ్‌లో సమాచార పౌర సంబంధ శాఖవారు ఏర్పాటుచేసిన కమ్యూనిటీ రేడియో కేంద్రానికి మునిసిపల్ కమిషనర్ శ్రీ పి. హెచ్. రామమద్దిరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. రేడియో సూపర్ వైజరు శ్రీ కె. విజయమోహనరావు, శాఖా పౌర సంబంధశాఖాధికారికి శ్రీ వై. వి. రత్నం కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు.

తూర్పు ప్రాంత సొసైటీ ప్రధానాధికారిగా పదవీ స్వీకారం చేసిన రియర్ అడ్మిరల్ ఎం. కె. జాయ్

ఒప్పందానికి భిన్నంగా ఝుంఝావతి కట్ట నిర్మాణం

ఎం. ఎల్. ఎ. శ్రీ పరశురామనాయుడు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పార్వతీపురం జూన్ 12 — శ్రీకాకుళంజిల్లా పార్వతీపురానికి చెందిన జనతా పార్టీ శాసనసభ్యులు శ్రీ చీపురపల్లి పరశురామనాయుడు కింది విధంగా తెలియచేశారు:

"భువనేశ్వర్ ఒప్పందం ప్రకారం ఝుంఝావతి ప్రాజెక్టు పరిధి ఎగువ, దిగువ కాల్వలకు పారింపుగలదని, రైల్వేకు తూర్పు-పడమర భాగమేకాక దక్షిణప్రాంత మంతటికీ నీటిపారుదల సౌకర్యం కలిగిందగుటచే రాష్ట్ర మధ్యతరహా నీటిపారుదలశాఖ మంత్రి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తినాయుడు ప్రకటించారు. కాని అందుకు విరుద్ధంగా జరిగింది.

భువనేశ్వర్ ఒప్పందం ప్రకారంఝుంఝావతి కట్టను 610 అడుగుల ఎత్తున నిర్మించడానికి నిర్ణయం తీసికొంటే, ఇప్పుడు 480 అడుగులకు తగ్గించారు. తత్ఫలితంగా ఎగువ కాల్వ నీటిమట్టం ఎత్తు తగ్గిపోతుంది. ఎగువకాల్వ ఉపయోగం కూడా వుండదు.

ఒక్క దిగువకాల్వ కిందనే పార్వతీపురం, కొమరాడ శాఖలూకాలలో రెండున్నర లక్షల ఎకరాల అయకట్టుకు నీటి పారుదలకు సరకాలమే వేరాడు.

ఎగువకాల్వ ప్రస్తావేలేనట్టు వ్యక్తమవుతున్నది.

ఝుంఝావతి నీటిని నీళ్ళనగరం నది మీదుగా కొమరాడ శాఖలూకా బలిజిపేటవరకు తీసుకువెళ్ళేందుకు అవసరమైనరహస్య సరకాన్ని కూడా విజయనగరం ఇరిగేషన్ ఇనవెస్టిగేషను వారు తయారుచేసినట్లు తెలుస్తున్నది. ఇంతకంటె హేయమైన తర్కం వేరొకటిలేదు.

భువనేశ్వర్ ఒప్పందం ప్రకారం 510 అడుగుల ఎత్తువరకు డామ్ నిర్మాణం జరగాలి. ఇలా జరిగితే నాలుగు టి. ఎం. సి నీరు నిల్వవుండడానికి అవకాశం ఏర్పడుతుంది. ఇందువల్ల నీటిమట్టం ఎత్తుపెరిగి హైలెవెల్ కాలవలకు నీరు ఎక్కేందుకు అవకాశం వున్నది. లేదా లిఫ్ట్‌ద్వారా నీటిని పారింపవచ్చును.

క్రెస్ట్‌గేట్లను నిర్మించి కూడా ఎగువ కాల్వకు నీటిని పారింపవచ్చునని మంత్రి కూడా ఒప్పుకున్నారు.

అందుచేత, మొదట ఒప్పందం ప్రకారమే ప్రాజెక్టు ఎగువ కాల్వ పనిని కొనసాగింది. ఎగువ ప్రాంతంలో వున్న లక్షలాది ఎకరాలకు నీటిపారుదల సౌకర్యాన్ని కలిగిస్తూ రైతులకు ప్రయోజనం కలిగిస్తున్నాము."

గోదావరి ఖనిలో పిల్లలను సాకే కేంద్రం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కరీంనగర్, జూన్ 12 — కరీంనగర్ జిల్లా గోదావరిఖనిలో కృష్ణ వెంకటరావు మంత్రివర్గ పంచాయతీ సమితి ఆధ్వర్యాన పడుపుతున్నారు.

ఇందులో మూడు-అయిదు సంవత్సరాల వయస్సుగల పిల్లలను ప్రొద్దంతా చూస్తూ పోషించడానికి ఇద్దరు ఆయాలను ఒక లేడీడాక్టరునిచేస్తున్నారు.

పనులకు వెళ్ళే తల్లిదండ్రుల పిల్లలకు ఇందులో వసతులను కల్పించారు.

దీనికొరకు సమితి సాధారణ నిధుల నుండి అయిదు శాతాన్ని కేటాయించినది.

పిల్లలకు పాలు, బిస్కెట్లు ఇస్తారు.

ఇటీవల పంచాయతీ సర్పంచ్ శ్రీ గిడ్డి జనార్దనరెడ్డి 32 మంది పిల్లలను దుస్తులను పంపిణీ చేశారు. వాటి వసతకు పి. డి. ఓ. మంజూరీ హుస్సేన్ అధ్యక్షత వహించారు. గ్రామాభివృద్ధి అధికారి శ్రీ శంకర్ వందన సమర్పణం చేశారు.

పార్వతీపురం సమితి రైతులకు బురుజోల మంజూరు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పార్వతీపురం, జూన్ 12— ఇటీవల శ్రీకాకుళం జిల్లా పార్వతీపురం సమితిలో ఆఫీస్ వంట శిక్షణ కార్యక్రమాన్ని బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ వి. అప్పారావు ప్రారంభించారు.

బొబ్బిలిలోని వ్యవసాయ శాఖ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ పి. కె. జగన్నాథరాజు, పార్వతీపురం వ్యవసాయ శాఖ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ ఎల్. నూకరాజు ఆఫీస్ ఉద్యమం లక్ష్యాలను వివరించారు.

ఆఫీస్ ఉద్యమానికి కేటాయించిన వాలుగున్నర లక్షల రూపాయల ఋణాలను రైతులకు మంజూరు చేశారు.

కురుపాం సమితి

పార్వతీపురం, జూన్ 12—శ్రీకాకుళం జిల్లా పార్వతీపురం సబ్‌శాఖలూకా కురుపాం పంచాయతీ సమితిలో ఆఫీస్ వంటల శిక్షణ కార్యక్రమం ఇటీవల జరిగినది. కార్యక్రమానికి శాసనసభ్యులు శ్రీ వి. తంద్రమూడామణిదేవ్ అధ్యక్షత వహించారు. వ్యవసాయశాఖ డివ్యూటీ డైరెక్టరు శ్రీ కె. సుధాకరరావు ఆఫీస్ కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేశారు.

వ్యవసాయ శాఖాధికారులు శ్రీ ఎల్. నూకరాజు శ్రీ జగన్నాథరాజు ఆఫీస్ కార్యక్రమం లక్ష్యాలను వివరించారు.

సమితి మాజీ అధ్యక్షులు శ్రీ డి. రామారావు, శ్రీ ఎల్. తోగిరాయుడులు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు.

తొలుత బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ దిట్టు.వి. ఆంజనేయులు స్వాగతం పలికారు.

వర్తకుల సభ

పార్వతీపురం, జూన్ 12— శ్రీకాకుళం జిల్లా పార్వతీపురం కిరాణా వర్తకుల సంఘం ఏర్పాటు చేసిన సభలో ఇటీవల పార్వతీపురం కన్జ్యూమర్ షాప్స్ ఆఫీసరు శ్రీ యు. కె. శాస్త్రి ప్రసంగించారు.

మున్సిపల్ కమిషనరు శ్రీ ఎ. అహోబిలరావు, లేబర్ ఆఫీసరు శ్రీ రామారావు, టౌన్ పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ రామారావు ప్రభృతులు కూడా వ్యాపారులను ఉద్దేశించి ప్రసంగించారు.

వ్యాపారుల ప్రతినిధులు తమ సమస్యలను వివరిస్తూ, తమపట్ల అధికారులు సామభూతితో వ్యవహరించవలెనని కోరారు. తొలుత సంఘ కార్యదర్శి శ్రీ కోటిన భాస్కరరావు స్వాగతం పలికారు.

ప్రయివేట్ ఆస్పత్రి

పార్వతీపురం, జూన్ 12— ఇటీవల ఇక్కడి డాక్టరు పి. పురుషోత్తమరావు ఏర్పాటుచేసి శ్రీ పాలకృష్ణా క్లినిక్, నర్సింగ్ హోమును రాష్ట్ర మీడియం ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తినాయుడు ప్రారంభించారు.

ఒరిస్సా ఎన్నికలలో జనతాపార్టీకి 100 సీట్లు వచ్చే అవకాశం

జనతాపార్టీ నాయకుల విశ్వాసం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, జూన్ 12— ఒరిస్సా రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం ముగించుకొని రాష్ట్ర జనతా పార్టీ నాయకులు శ్రీ గౌతు లచ్చన్న, డాక్టరు యంలంచిలి శివాజీ ఇక్కడకు నిన్న తిరిగి వచ్చారు.

ఒరిస్సాకు చెందిన 147 అసెంబ్లీ స్థానాలలోను సుమారు 100 స్థానాలు జనతా పార్టీ కైవసం చేసుకొనగలదని వారు ఇక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

లోకసభ ఎన్నికలలో కోరాపుట్, గంజాం జిల్లాలలో జనతా పార్టీకి అంగీకారాత్మకమైన ఫలితాలు లభించవచ్చని, కాని ఇప్పుడు అక్కడ ఓటర్లు జనతా పార్టీ అభ్యర్థులను విజయం చేకూర్చడానికి ఉత్సాహం చూపారని వారు అన్నారు.

చివరకు బరంపురం, గుమహూర్, అయగడ్డ నియోజక వర్గాలలో గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ అభ్యర్థులను విజయం చేకూరుతూ వచ్చినది. కాని ఇప్పుడు ఆ నియోజక వర్గాలు జనతా పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రోద్బలం ఇచ్చాయని శ్రీ గౌతులచ్చన్న పేర్కొన్నారు.

కావలి వ్యవసాయ అభివృద్ధి బ్యాంకికి కొత్త భవనాలు

ముఖ్యమంత్రి శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, జూన్ 12— కావలిలో 1.98 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించే ప్రాథమిక వ్యవసాయ వ్యవసాయాభివృద్ధి బ్యాంకి భవనానికి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది రైతులకు దీర్ఘకాలిక ఋణాల క్రింద, వ్యవసాయాభివృద్ధి బ్యాంకుల ద్వారా 45 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని చెప్పారు.

దరిద్ర నారాయణ క్రింద ఆయకట్టుకు అభివృద్ధి చేయడానికి కావలి వ్యవసాయాభివృద్ధి బ్యాంకి కృషి చేయాలని. 1979 జూన్‌లో ఆ దానల్‌కు సోమశిల నీరు విడుదల కావడానికి ముందే ఆయకట్టు ప్రాంతం అభివృద్ధి చెందాలని సూచించారు.

సభకు శ్రీ వి. రత్న సభాపతి అధ్యక్షత వహిస్తూ, కావలి వ్యవసాయాభివృద్ధి బ్యాంకి ఈ ఏడాది జూలూకాలో 60 పాకాలు కార్డర్ల నిర్మాణానికి 45 లక్షల రూపాయలు మంజూరు చేసిందని చెప్పారు. శ్రీ ఆర్. దశరథరామిరెడ్డి కూడా ప్రసంగించారు.

తొలుత శ్రీ కె. రామచంద్రారెడ్డి స్వాగతం పలికారు.

శ్రీ కె. యానాదిరెడ్డి కూడా ప్రసంగించారు. అంతకు ముందు శ్రీ వెంగళరావు కావలి బ్యాంకును సందర్శించారు.

ఓపెన్ ఎయిర్ థియేటర్

కావలిలో శ్రీ వెంగళరావునగర్ కాలనీలో 70 వేల రూపాయలతో నిర్మిస్తున్న ఓపెన్ ఎయిర్ థియేటరును ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు శంకుస్థాపన చేశారు. దీనిని ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చేపట్టింది. దీనికయ్యే ఖర్చులో సగం అభివృద్ధి సంస్థ భరిస్తుంది. మిగిలిన సగాన్ని ముఖ్యమంత్రి సహాయనిధి నుండి కేటాయిస్తారు.

అలాగే 30 వేల వ్యయంతో నిర్మించిన ఎలిమెంటరీ పాఠశాల భవనానికి కూడా ముఖ్యమంత్రి కాలనీలో ప్రారంభోత్సవం చేశారు. ఇందిరానగర్‌లో 20 వేల ఖర్చుతో నిర్మించిన మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాల భవనానికి మైనర్ ఇరిగేషన్ మంత్రి శ్రీ అనం వెంకటరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

కావలిలో కొత్తగా నిర్మించిన ఆర్. టి. సి బస్‌స్టాండ్‌కు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. అయనకు బస్‌స్టాండులో ఆర్. టి. సి. చైర్మన్ శ్రీ పి. నరసింగరావు జాయింట్ ఆపరేటింగ్ మేనేజర్ శ్రీ అనం స్వాగతం పలికారు.

వార్షిక వాయిదాల చెల్లింపుకు గడువు

శాసనసభ్యుని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 12— ప్రస్తుత సంవత్సరంలో వార్షిక వాయిదాలను చెల్లించడానికి గడువు పొడిగించి, ఋణ సౌకర్యాన్ని ఈ సంవత్సరం కూడా కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర వ్యవసాయాభివృద్ధి బ్యాంకి అధ్యక్షుడు శ్రీ రత్నసభాపతికి శాసన సభ్యులు శ్రీ పి. రాజశ్వరరావు ఒక విజ్ఞప్తిచేశారు.

ఆంధ్ర సంఘం రజతోత్సవం

మద్రాసు, జూన్ 12— 1953 లో నెలకొల్పిన ఆంధ్రతూరు ఆంధ్ర సంఘం రజతోత్సవం వేడుకలను వచ్చే ఏడు పెద్దఎత్తున జరుపుకొనాలని సంఘం కార్యదర్శి శ్రీ పోలాప్రగడ రాధాకృష్ణమూర్తి తెలిపారు.

జస్టిస్ కుప్పుస్వామి అధ్యక్షతన రూల్స్ కమిటీ

హైదరాబాద్, జూన్ 12 — రాష్ట్ర హైకోర్టు వచ్చే మార్చి 16 వ తేదీ వరకు పని చేసే రూల్స్ కమిటీని జస్టిస్ శ్రీ ఎ. కుప్పుస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసింది. శ్రీ ఎం. సూర్యనారాయణమూర్తి (అడ్వకేట్) కమిటి కార్యదర్శిగా నియమితులయ్యారు.

ఈ క్రిందివారు రూల్ కమిటి సభ్యులుగా వుంటారు. వ్యాయమూర్తులు సర్వశ్రీ రామచంద్రరాజు, కె. పున్నయ్య, హైదరాబాద్ సిటి సివిల్ కోర్టుల చీఫ్ జడ్జి (ఎక్స్ అఫీషియో సభ్యుడు). వై. శివరామశాస్త్రి (అడ్వకేట్-రాష్ట్ర హైకోర్టు న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు). ఎం. రామమోహనరావు (అడ్వకేట్-సిటి సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు).

విజయనగరంలో 400 మంది మునిసిపల్ కార్మికుల సమ్మె

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, జూన్ 12—స్థానిక మున్సిపాలిటీ ఆరోగ్యశాఖ సిబ్బందిసుమారు 400 మంది సమ్మె కొనసాగించడంతో, ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. మరుగుదొడ్ల పారిశుద్ధ్యం కోసం మున్సిపల్ అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదు.

కొన్ని మున్సిపాలిటీలలోని ఆరోగ్య సిబ్బంది సమ్మె చేయడంలేదు. తమకు ఆ ప్రాంతాల నుంచి కానీ, చుట్టుప్రక్కల పంచాయతీల నుంచి కానీ కార్మికులను ఇక్కడకు తీసుకురావచ్చు రోడ్లపై చెత్త కుప్పలు కూడా కనబడడం లేదు. గాలి దుమారం వల్ల చెత్త, చెదారం రోడ్లపైకి వస్తున్నది.

కావలి

కావలి, జూన్ 12 — తమను పార్లమెంటరీగతి ఉద్యోగులుగా లెక్కించి, అన్ని సౌకర్యాలను కల్పించాలన్న కోర్కెను సాధించడానికి నెల్లూరు జిల్లా కావలి మునిసిపాలిటీలో పనిచేసే ప్రజారోగ్య సిబ్బందికి చెందిన 68 మంది పనివారు సమ్మెను కొనసాగిస్తున్నారు.

వారికి స్థానిక రాజకీయ పక్షాలవారు తగు మద్దతును అందజేస్తున్నారు.

విజయనగరం వర్తకుల వితరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, జూన్ 11— స్థానిక బోటు వస్తు వర్తక సంఘంవారు మొన్న ప్రభుత్వ మహారాణి హాస్పిటల్ ఆవరణలో ఏర్పాటుచేసిన నది నీటి రూపాయల విలువగల ప్రమాణ పరికరాలను అధికారులకు అందజేశారు.

సభకు అధ్యక్షత వహించిన శాసన సభ్యులు శ్రీ అప్పసాని అప్పన్నదొర వర్తక సంఘంవారి ఔదార్యాన్ని కొనియాడారు.

మెడికల్ ఆఫీసర్లు డాక్టరు అహల్యా, డాక్టరు శ్రీమతి లక్ష్మి వర్తక సంఘంవారు ప్రతి సంవత్సరం హాస్పిటల్సుకు వివిధ పరికరాలను బహూకరిస్తున్నందుకు అభినందించారు.

ముఖ్యఅతిథి డిస్ట్రిక్ట్ డివ్యూటీ మెడికల్ ఆఫీసరు డాక్టరు బి. సాంబశివరావు కూడా ఉపన్యసించిన పిదప కోళాదికారి శ్రీ వై. తంగయ్య వందన సమర్పణతో సభ ముగిసినది.

తిరుపతి యూనివర్శిటీచే కావలి పి. జి. కేంద్రం స్వాధీనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, జూన్ 12 — కావలిలోని పోస్ట్ గ్రాడ్యుయేట్ కేంద్రాన్ని ఈ ఏడాది నుంచి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం స్వాధీనం చేసుకుంటుందని ముఖ్యమంత్రి ఇక్కడ తెలియజేశారు. దాని నిర్వహణకు, విస్తరణకు అయ్యే ఖర్చును రాష్ట్రప్రభుత్వం భరిస్తుందని ఆయన చెప్పారు.

ఈ కేంద్రంలో, శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రానికి అవసరమైన అంతరిక్ష పరిశోధన, సాగరజలాలకు సంబంధించిన శాస్త్రాలను కూడా ప్రవేశపెట్టి మన్నట్టు ఆయన సూచనగా తెలిపారు.

ఈ కేంద్రానికి రేవాల లక్ష్మీనరసింహారెడ్డి పోస్ట్ గ్రాడ్యుయేట్ కేంద్రం అని పేరు పెడతారు. ఆయన ఈ కేంద్రానికి రెండు లక్షల రూపాయలు విరాళంగా ఇచ్చారు.

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి శ్రీ కె. వి. నరసన్న "వెంగళరావు నగర్ కాలనీ"కి ప్రారంభోత్సవం చేశారు. ఇందులో 1200 కుటుంబాలకు పునరావాసం కల్పించడం జరిగింది.

ఈ సందర్భంగా జరిగిన సభకు అసెంబ్లీ స్పీకర్ శ్రీ ఆర్. దశరథరామిరెడ్డి అధ్యక్షత వహించారు. కావలి తాలూకాను వెనుకబడిన తాలూకాలలో చేర్చినట్టు ఆయన తెలియజేశారు.

జిల్లా కలెక్టరు శ్రీ పి. అప్పిసరావు స్వాగతం పలుకుతూ, తుపాను వల్ల దెబ్బతిన్న కుటుంబాలకోసం చేపట్టిన కార్యక్రమం వివరించారు.

కావలి-ఉదయగిరి రోడ్‌లో లెవెల్ క్రాసింగ్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని శాసనసభ్యుడు శ్రీ జి. కొండయ్యనాయుడు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

పేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ టి. ఆర్. ప్రసాద్ ప్రసంగిస్తూ, ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన పేర్‌హౌసింగ్ గిడ్డంగులకు నాలుగు లక్షల రూపాయలు అర్పించుకుంటుందని చెప్పారు.

యానాంలో ఎన్నికల ప్రచారం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

యానాం, జూన్ 9— పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు యానాం నియోజక వర్గంనుండి ముగ్గురు సభ్యులు పోటీ చేస్తున్నారు.

జనతా పార్టీ అభ్యర్థి శ్రీ కామశెట్టి పరపరాం, కాంగ్రెసు అభ్యర్థిగా జలాసి ఇండిపెండెంటుగా శ్రీ పద్దింశెట్టి సత్యమూర్తి తమ ప్రచారాలను ప్రశాంతంగా కొనసాగిస్తున్నారు.

జనతాపార్టీ ప్రచారానికి తూర్పు గోదావరి జిల్లా జనతాపార్టీ అధ్యక్షులు ఎం. వి. ఎస్. మూర్తిరాజు యానాంలో ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేస్తున్నారు.

జిల్లా జనతాపార్టీ కార్యదర్శి శ్రీ కాకా జనార్దనరావు, డాక్టర్ ఏ. వి. ఎస్. రాజు, కాకినాడ తాలూకా పార్టీ అధ్యక్షులు శ్రీ వెలమకన్ని సుబ్రహ్మణ్యశర్మ, నరసాపురంతాలూకా పార్టీ అధ్యక్షులు శ్రీమాచర్ల రాజాం మరి అనేకమంది జనతాపార్టీ నాయకులు యానాంలో మాజీ ఎం. ఎల్. ఏ. శ్రీ యర్రా జగన్నాథరావు శ్రీ పద్దింశెట్టి సత్యానందం శ్రీ కనకాల జాయయ్య ప్రభృతులు ప్రచారం చేస్తున్నారు.

మధిరలో రెవిన్యూ, పంచాయతీ అధికారుల మధ్య విభేదాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మధిర, జూన్ 12— స్థానిక డివ్యూటీ తహసీల్దారు శ్రీ ఎం. శేషగిరిరావు తహసీల్ ఆఫీసుకు వెంటనే యు. డి. ఆర్. ఐ. శ్రీ టి. చెన్నారావు గ్రామ పంచాయతీకి వృత్తి పన్ను చెల్లించనందున పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారి సామానులను ఇటీవల జప్తుచేశారు.

తహసీల్దారు 12 రూపాయల వృత్తి పన్ను, యు. డి. ఆర్. ఐ. సి. తొమ్మిది రూపాయలు వృత్తి పన్ను చెల్లించవలసి వున్నదని.

మధిర పంచాయతీ భూమి పన్ను పూర్తిగా చెల్లించలేనే కారణాన మొన్న మధిర తహసీల్దారు పంచాయతీ ఆఫీసరు కుర్చీలను జప్తుచేశారు.

గత 40 సంవత్సరాల నుంచి రెవిన్యూ అధికారులు పంచాయతీకి వృత్తి పన్నులు చెల్లించడం లేదని అన్నారు.

వృత్తి పన్ను ఏకాయివడిన రెవిన్యూ నిబంధి సామానులు త్వరలో జప్తు చేయనున్నట్లు గ్రామ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ కె. రామలింగేశ్వరరావు "ఆంధ్రజ్యోతి" విలేకరికి తెలియచేశారు.

మధిర తాలూకాలో ఉత్తమ గ్రామోద్యోగుల ఎన్నిక

మధిర, జూన్ 12— ఇటీవల ఖమ్మం జిల్లా పరిషత్ జిల్లా కలెక్టరు ఎస్. దేవర్జి ఆధ్వర్యాన జరిగినది. ఆఫీసర్ దాదు శ్రీ సి. ఎస్. రామచంద్రమూర్తి మాట్లాడారు.

ఆంధ్రప్రదేశ్ మొట్ట మొదటిసారిగా విస్తృత కాలంలో రెవిన్యూ వసూలుచేయడంలో, ఆఫీసు రికార్డును సంక్రమంగా వుంచడంలోను మధిర తాలూకాకు చెందిన ఆరుగురు విలేజి ఆఫీసర్లను ఉత్తములుగా నిర్ణయించారు.

వారు: సర్వశ్రీ వి. వెంకటేశ్వరరావు, మంగపతి, ఎస్. సూర్యనారాయణ, పురుషోత్తంరావు, నరసింహారావు, తాసిక్ రామారావు.

ఆంధ్రప్రదేశ్ ఛాత్ర యువ సంఘర్ష వాహిని

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 11— రిక్షా కార్మికుడు శ్రీ వెంకటయ్య లోక్ నాయక్ శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఫొటోకి పూలమాల వేసి ఆంధ్రప్రదేశ్ ఛాత్ర యువ సంఘర్ష వాహినిని ప్రారంభించారు.

రాష్ట్ర కన్వీనర్ శ్రీ కాంతిలాల్ కరణీ, నగర కన్వీనర్ శ్రీ కె. కృష్ణలతోపాటు 25 మంది సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీ ఆర్. టి. మూలి, శ్రీ వి. సత్యనారాయణరెడ్డి, శ్రీ రంగారెడ్డి, సర్వోదయ నాయకుడు శ్రీ పి. హెచ్. జగన్నాథం కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిలో వున్నారు.

లారీ, రెండెడ్ల బండి ఢీకొనగా ఒకని మృతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, జూన్ 12— కొత్త వలసకు చెందిన ఒక లారీ విజయనగరం వైపుకు వెడుతున్న ఒ

రిటైలు వ్యాపారులకు విజ్ఞప్తి!

మఫత్‌లాల్ గ్రూప్ ఆఫ్ మిల్సు
వారి సెకండ్సు అప్రూవ్‌డ్ డీలర్లుగా

నియమించబడినామని తెలుపుటకు సంతసించుచున్నాము.
మా షాపునకు విచ్చేయవలసినదిగా కోరుచున్నాము.

Phone : Shop : 76735 Res : 77031

రాజా ఎంటర్‌ప్రైజెస్
[Mafatlal Group Approved Dealer for New Sharrock Mills]
124-A, పట్టాలత — విజయవాడ — 1.

Savita





"జనతాపార్టీకి ప్రజల సమర్థన తగ్గలేదు"

— శ్రీ జగ్జీవన్‌రామ్ ఉద్ఘాటన

మద్రాసు జూన్ 12—లోక్‌సభ ఎన్నికలలో కన్పించిన జనతా ప్రభంజనం ఇప్పుడు లేనప్పటికీ, జనతాపార్టీకి ప్రజల మద్దతు కొనసాగుతున్నదని రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఉద్ఘాటించాడు.

ఆయన పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, కొద్ది నెలల క్రితం కన్పించింది "ఇందిరా వ్యతిరేక ప్రభంజనమే కాని, అది అత్యయికస్థితి, దాని అత్యాచారాల వల్ల ఏర్పడినట్టిదని అన్నాడు.

అత్యయికస్థితి రద్దు, అత్యాచారాలు లేకపోవడంతో ఆ ప్రభంజనం ఇపుడు లేదన్నారు. అయితే, అదే సమయంలో జనతా పార్టీకి ప్రజల మద్దతు కొనసాగుతున్నదని శ్రీ జగ్‌జీవన్‌రాం అన్నారు.

నర్సయ్య, రత్నస్వామిల మృతికి రాజ్యసభ నివాళులు

న్యూఢిల్లీ, జూన్ 12 — రాజ్యసభ సభ్యుడు శ్రీ హెచ్. ఎస్. నరసయ్య, మాజీ సభ్యుడు శ్రీ ఎం. రత్నస్వామిల మృతికి సంతాప సూచకంగా రాజ్యసభ రెండు నిముషాల మౌనాన్ని పాటించింది.

రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ శ్రీ రామ్ నివాస్ మీర్ధా శ్రీ నరసయ్య, శ్రీ రత్నస్వామి చేసిన సేవలను కొనియాడారు.

శ్రీ నరసయ్య స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారని, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలతో సన్నిహిత సంబంధం కలిగివున్నారని, 1972లో ఆయన రాజ్యసభకు ఎన్నికైనారని శ్రీ మీర్ధా తెలియజేశాడు.

ప్రముఖ పత్రికా సంపాదకుడైన శ్రీ రత్నస్వామి 1962 నుంచి 1974వ సంవత్సరం వరకు రాజ్యసభ సభ్యుడు. 1968లో ఆయనకు పద్మభూషణ్ అవార్డు లభించింది.

ఆస్ట్రేలియా జట్టుంచే 5 వికెట్లకు 147

బెల్మాన్‌పోర్ట్, జూన్ 12— ఆస్ట్రేలియా క్రికెట్ జట్టుకు, ఎస్సెక్స్ క్రికెట్ జట్టుకు మధ్య యిక్కడ ప్రారంభమైన టోటీ పర్యటన కారణంగాను, వెలుతురు సరిగాలేని కారణంగానూ లేటేటి విరామ సమయం తర్వాత ఆటను నిలిపివేశారు. ఆట నిలిపివేసే సమయానికి ఆస్ట్రేలియా జట్టు తన మొదటి యిన్నింగ్స్‌లో 5 వికెట్ల నష్టానికి 147 పరుగులు చేసింది.

ఒక దశలో ఆస్ట్రేలియా జట్టు వాలుగు వికెట్ల నష్టానికి 58 పరుగులు చేసింది. అయితే వాల్టర్స్, మార్ష్ బాగాఆడి స్కోరును 147 కు తీసుకువెళ్ళారు.

అత్యవసర అంతర్జాతీయ క్రికెట్ సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 12—జూన్ 16 వ తేదీన జరిగే అంతర్జాతీయ అత్యవసర క్రికెట్ సమావేశంలో పాల్గొనడానికై ఇండియా క్రికెట్ కంట్రోల్ బోర్డు అధ్యక్షుడు శ్రీ రామ్‌ప్రకాశ్ మెహరా ఇన్నాళ్ళకిందటనే ఐరులు దేశానికి వెళ్ళారు. ఆయనతో పాటు కార్యదర్శి శ్రీ గులాం మహమ్మద్ కూడా వెళ్ళారు.

'సూపర్ టెస్ట్'లపై ఇండియా వైఖరి గురించి చర్చించడానికి యీ అంతర్జాతీయ సమావేశం జరుగుతుంది

ఆకాశవాణి

మంగళవారం, జూన్ 14

విజయవాడ

ఉ॥ 7-30 తుదలవాడ కృష్ణమూర్తి: మృదంగం. 7-45 చిత్రతరంగిణి. 8-30 ఎస్. రాజశేఖరం: వయోలిన్. మ॥ 1-30 ఒంగోలు మహిళా మండలి పద్మశ్రీ కదంబ కార్యక్రమం. సా॥ 5-15 శాస్త్రీయ సంగీతం—శ్రోతలు కోరిన పాటలు. 7-15 బాలుల పెంపకం లాభదాయకమైనదా? సంభాషణ. 8-45 ద్వారం భావరాయణరావు: గానం. అన్నవరపు రామస్వామి: వయోలిన్, కె. సీతారామ్: మృదంగం.

హైదరాబాద్—ఎ

ఉ॥ 7-10 లలిత సంగీతం: ఎం. రంగనాయకి. 7-30 చిత్రసీమ. 8-30 పి. శుభ్రమణ్యస్వామి: వయోలిన్, సా॥ 6-25 పిల్లలు—సామాన్యవ్యాధుల నిరోధకతర్యలు. 7-15 పిల్లలకు పుష్టికర ఆహారం — రూపకం. 8-00 శివక్షేత్రయాత్ర—నాటకం — రచన: దేవులపల్లి వెంకటకృష్ణ. 9-30 జాతీయ ప్రసంగం.

హైదరాబాద్—బి

ఉ॥ 9-05 కాత్రిక్ శేషాద్రి: సితార్, రా॥ 8-05 రాష్ట్రీయ రామాయణ మేళా బాబా భాగవాత్మకా ఎక్—తా అధ్యాత్మ త్రిపాఠి హిందీ ప్రసంగం.

యువవాణి: ఉ॥ 7-10 ఆర్. జయంతి, ఆర్. వసంత: గానయుగళం. 7-55 కావ్య వాయకలు—చిత్రీకరణలో వైవిధ్యం: కె. ఎల్. రావు: ప్రసంగం. సా॥ 6-30 ఉర్దూ సాహిత్య పత్రికా కార్యక్రమం. 6-15 పి. శ్రీలత: సితార్ విహెచ్. రమణాచారి: ఫ్లూట్.

విశాఖపట్టణం

ఉ॥ 7-30 ఎం. ఎస్. సుబ్బలక్ష్మి: గానం. 7-45 అరాధన. 9-05 సినిమా పాటలు. మ॥ 12-00 మధు మంజరి 12-40 హస్తకళలు—ప్రసంగం.

కడప

7-30 ముత్యాలపాటి నరసింహులు బృందం: నాదస్వరం. 8-30 చిత్రమంజరి మ॥ 12-05 టి. ఎస్. రాజరత్నంపిళ్లై గానం. 1-00 చిత్రలహరి. సా॥ 5-16 చిత్రమాల.

మద్రాసు—బి

మ॥ 12-40 పాశ్చాత్య సంగీతం. సా॥ 8-00 క్రికెట్ విశేషం. 8-25 శివ కుమార్ శర్మ, హరిప్రసాద్ చౌరాసియా: సంతూర్, వేణువు. 10-00 పాశ్చాత్య సంగీతం.

విజ్ఞప్తి

వాస్తవమైన వాడకందారుల అవసరాలను కంట్రోల్ రేటులో తీర్చే విధంగా హెచ్చు మొత్తాలలో మా అధికారయుత స్టాకిస్టులకు సిమెంటును విడుదల చేస్తున్నట్టు విజయవాడలోని అసలైన వాడకందార్లందరకు ఇందు మూలంగా తెలియజేస్తున్నాం. కావున వారందరూ తమ అవసరం మీద కంట్రోలు ధరపై పొందవలసినదిగా కోరుతున్నాం. ఎవరైనా వాడకందారు వారి అవసరాల మేరకు పరకు పొందలేని యెడల మా స్టాకిస్టుల వద్ద వారికి కావలసిన పరకు మొత్తం రిజిష్టరు చేయించుకోవలసినదిగా కోరబడుచున్నారు. ఆ పరకులను ఉచితమైన సమయంలోగా పొందనివియెడల దానిని మా దృష్టికి తీసుకురావలసిందిగాను లేదా వారి అవసరముల మేరకు ది ఆంధ్రా సిమెంటు కంపెనీ ఎంప్లాయీస్ కో అపరేటివ్ స్టోర్సు, విజయవాడ వద్ద రిజిస్టరు చేసుకోవలసిందిగాను విజ్ఞప్తిచేస్తున్నాం. అట్లు చేసినయెడల వారి అవసరాలను ఎట్టి కష్టం లేకుండా తీర్చుకోగలరని తెలియజేస్తున్నాం.

ది ఆంధ్రా సిమెంటు కంపెనీ లిమిటెడ్,
పోస్టుబాక్సు నెం. 501, విజయవాడ—520 003

ఈ అవకాశంను జారవిడుచుకోకండి
మా తిరుమల గ్రూప్‌లో చేరండి

అధికమైన రద్దీ ఉన్నందు వల్ల జులై 7. 1977తో గాని అంతకు ముందుగా గాని తిరుమల ముగించబడుతుంది. మరియు మొదటి డ్రా జగిత్యాల, కరీంనగర్ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ వద్ద జులై 31, 1977 న జరుపబడును. మీ మదుపు మొత్తం అంతా 22 నెల సరి వాయిదాలలో రు. 438/ మాత్రమే. మరి మీ బహుమతులు : 60 నెలసరి డ్రాలలో లక్షలాది రూపాయలతో 61,000. మీదు ఏ బహుమతి/ బహుమతులు గెలుపొందని పక్షంలో మీ అదా మొత్తంతో రు 200/- ప్రత్యేక బోనసు కలిపి మీరు వాపసు పొందుతారు.

స్వయంగా సంప్రతించండి లేదా నమోదు కొరకు మొదటి వాయిదా మొత్తం రు 23/- ఎమ్. ఓ. ఏదేని బ్యాంకు డిమాండు డ్రాఫ్టు. ఐ. పి. ఓలు లేదా నగదు ద్వారా చెల్లించండి.

దిగువ వారిని సంప్రతించండి/ వ్రాయండి.

గుజరాత్ సేవింగ్స్
ఆంధ్రప్రదేశ్ బ్రాంచీలు :

1] 5-1-751. బ్యాంక్ స్ట్రీట్ కోటి కాఫీ హోటల్ ఎదురుగా, హైదరాబాదు-1 ఫోన్ 53706
2] గాంధినగర్, కొత్వారి బిల్డింగు వీసెంట్‌రోడ్, విజయవాడ — 3. ఫోన్ 72152
3] 46-24-6. మేడపేన. స్టేషన్ రోడ్ విశాఖపట్నం-530016
4] 1-6 51 మార్కెట్‌రోడ్, క్లాక్ టవర్‌దగ్గర, జగిత్యాల(పోస్టు) కరీంనగర్ జిల్లా
5] డాక్టరు సుబేదార్స్ క్లినిక్. గాంధీనగర్—హైదరాబాద్.
6] 1-6-6 శాస్త్రీరోడ్, కరీంనగర్
7] రాష్ట్రపతిరోడ్, గాయత్రి బిల్డింగ్, నల్గొండ
8] 3-8-27 షా బజార్, మహబూబ్ నగర్
9] డో. నెం. 23-11-40 వేరేళ్ళ బిల్డింగు, ఏలూరు బజారు, గుంటూరు-3
10] 18/177 నెహ్రూరోడ్, కర్నూల్
11] 8-24-151, జి.వి.పి.బిల్డింగ్, మెయిన్ రోడు, రాజమండ్రి
12] 71. చంద్రరోడ్ బిల్డింగు. 111 వరోపదేవరోడ్డు, కోఠి మండల్ ఎదురుగా, సికింద్రాబాద-500 008
13] పి. ఆర్. బిల్డింగు మెయిన్ బజారు, కాకినాడ.
14] పి వి ఎస్. మాన్షన్, శేషాచారి వీధి ఒత్తూరు
15] ఎపిపాంధు వద్ద పి. ఓ. బిల్డింగ్.
16] 4-1/186 వకార్ వకీర్ సాహెబ్‌వీధి. కడప.
17] 31-1-288 క్రింటురోడ్డు ఒంగోలు.
18] శంకర్ భవన్, రింగురోడ్డు శ్రీకాకుళం.
19] 7.142 ప్రకాశ్‌రోడ్డు, అనంతపూర్
20] 15.జె పి. మున్సిపల్ బిల్డింగ్స్ క్రింటురోడ్డు, నెల్లూరు.
21] 5 మేడమీద — అన్నపూర్ణా మార్కెట్, అరసంపురం
22] 8-2-61, మందరటాకీసరోడ్ మందరపకన్,అమ్మం 507001

హెచ్. ఓ. 518 కల్యాదేవి రోడ్,
బొంబాయి— 400 002 (మూడవ అంతస్థు)
ఇండియా అంతటా బ్రాంచీలు కలవు

ప్రభుత్వోద్యోగుల గృహ నిర్మాణ సంస్థ త్వరలో ఏర్పాటు: ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విశాఖపట్నం, జూన్—12 ప్రతి ప్రభుత్వోద్యోగి రిటైరు అయిన తరువాత ఒక స్వంత యింటిని కలిగి వుండేటట్టు చేయాలని తాము గట్టిగా కోరుతున్నట్టు ముఖ్య మంత్రి శ్రీ జలగం వెంగళరావు పేర్కొన్నారు. విశాఖపట్నంలో ఆయన విన్న ఎన్.జి.వోల సంఘం రజతోత్సవాలను ప్రారంభోత్సవం చేస్తూ ఈ లక్ష్యాన్ని సాధించటానికై ప్రభుత్వోద్యోగులకు ఒక గృహ నిర్మాణ సంస్థను త్వరలో ఏర్పాటు చేయబోతున్నట్టు ప్రకటించాడు.

ప్రభుత్వోద్యోగుల గృహ నిర్మాణ సంస్థకు పేరు కాపిటలిజం ప్రభుత్వం సమకూరుస్తుందని, ఈ సంస్థను రిటైర్ అయిన అధికారులకు అప్పగించడం జరుగుతుందని ముఖ్యమంత్రి ప్రకటించాడు.

ప్రభుత్వోద్యోగుల సహకారంవల్ల ఎన్నికలలో విజయం

రాష్ట్ర ప్రభుత్వానికి, ఉద్యోగులకు మధ్య సంపూర్ణ సహకారం వున్నదని ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో పేర్కొన్నారు. ఇటీవల పార్లమెంటు ఎన్నికలు జరిగిన అప్పటి ముఖ్యమంత్రులసమావేశంలో ఉత్తరాది ముఖ్యమంత్రులంతా తమ తమ రాష్ట్రాలలో ప్రభుత్వోద్యోగులు సహకరించినందున కాంగ్రెసు ఓడిపోయిందని చెప్పారని ముఖ్యమంత్రి అంటూ, ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వోద్యోగులు పూర్తిగా సహకరించినందుననే తాము ఎన్నికలలో గెలిచినట్టవారిలో చెప్పామని శ్రీ జలగం వెంగళరావు పేర్కొన్నప్పుడు సభలో హర్షధ్వానాలు మిన్నుముట్టాయి.

ముఖ్యమంత్రికి ఎన్. జి. వోల నాయకుడు శ్రీ బి. రామకృష్ణరావు పుష్పగుచ్ఛం చెబుతూ శ్రీ వెంగళరావు అధ్యక్షతలో రాష్ట్ర ఎన్.జి.వోల సమస్యలు చాలావరకు పరిష్కారం అయినట్లు పేర్కొన్నారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి ప్రసంగిస్తు ఎన్. జి. వో. లు సామాన్య ప్రజలకు యింకా పన్నిహితంగా వుండాలని సలహా యిచ్చారు. జిల్లా ఎన్. జి. వో సంఘం అధ్యక్షుడు శ్రీ ఎన్. శ్రీనివాసరావు స్వాగతపత్రం చదివారు. ప్రముఖులకు పూలదండలు వేయటం, మూడేళ్ళ నందున 216 రూపాయలు మిగిలాయనీ, యీ మొత్తాన్ని ముఖ్యమంత్రి నిధికి పంపిస్తున్నామనీ ఆయన తెలిపారు.

రిటైలు వ్యాపారస్తులకు విజ్ఞప్తి!

మఫత్‌లాల్ గ్రూప్ ఆఫ్ మిల్సు
వారి సెకండ్సు అప్రూవ్‌డ్ డీలర్లుగా

నియమించబడినామని తెలుపుటకు సంతసించుచున్నాము.
మా షాపునకు విచ్చేయవలసినదిగా కోరుచున్నాము.

ఫోన్ : 73822

యండూరి రామలింగేశ్వరరావు
(Mihir Textiles & Surat Cotton Mills)
గుడివాడవారి వీధి, విజయవాడ—1.

Savita

ట్రేడ్‌మార్కు హెచ్చరిక నోటీసు

ట్రేడ్ మార్క్
రిజిష్టరు నెం. 239812-B

ఇందుమూలముగా యావస్మందికి తెలియపర్చడమేమనగా పైన చూపిన ట్రేడ్ మార్కు నెం. 239812-B, ట్రేడ్ మర్కుండెక్ట్ మార్కు చట్టం 1958 యొక్క 31 వ క్లాజ్ క్రింద మా క్లయింట్ అయిన

కనిగల్పుల శీతారామయ్య
ప్రొప్రయిటర్ : లక్ష్మీ నట్ పౌడరు కంపెనీ,
పొన్నూరు—522124, గుంటూరు జిల్లా. ఆంధ్రప్రదేశ్

వారి పేర వక్కపొడికి సంబంధించి సక్రమంగా 3-1-1967 న రిజిష్టరు కాబడినది. ఇతరులు ఎవరైనను ట్రైట్రేడ్ మార్కును గాని మా క్లయింటు ఇతర ట్రేడ్ మార్కులనుగాని వక్కపొడికి సంబంధించి ఇండియన్ యూనియన్‌లో ఎచ్చట వాడకూడదని తెలియచేయటమైనది. అందులకు విరుద్ధముగా జరిగినచో మా క్లయింటుకు పై ట్రేడ్ మార్కులో చట్టరీత్యాగల ఏకైక ప్రత్యేక హక్కులను భంగపరచిన వారగుదురు. వారిపైన చట్టప్రకారము తీసుకొనదగిన అన్ని సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకొనబడునని మా క్లయింటు సంజాయిషీ మూలకముగా ఇందుపై హెచ్చరిక చేయటమైనది.

కామత్ అండ్ కామత్
పేటెంట్ అండ్ ట్రేడ్‌మార్కు అటార్నీస్,
10వ, ఆర్మీనియన్ స్ట్రీట్, (మొదటి అంతస్తు)
మద్రాసు — 600 001.

గమనిక : మా వక్కపొడి అమ్మేటకు ఏజెంట్లు లేనిచోట్ల ఏజెంట్లు కావలెను. వివరములకు మా కంపెనీకి వ్రాసి తెలుసుకోవలెను.

పరిశోధన ద్వారా ప్రగతి

మహికోవారి విప్లవాత్మకమైన సాధనం
ఎమ్‌బి హెచ్ 104—(బాజ్రా హైబ్రిడ్)సంకర సజ్జ

ఇది అమోఘం! విప్లవాత్మకం! ఇది దానంతట అదే తనని తాను పంరక్షించుకుని పక్షుల్ని పంట తినెయ్యకుండా చేస్తుంది.
ఇది వెర్రి కంకి తెగులును నిరోధిస్తుంది కూడాను.
ఇది 4 అడుగుల పొట్టిరకం. బలంగా, దిట్టంగా వుండి నాటుకుపోతుంది కొంచెం శ్రద్ధ తీసుకుంటే చాలు, పుష్కలంగా పండుతుంది.
ఒక్కసారి దీన్ని వాడి చూస్తే మీకిక మరోదాని ఆలోచనే రాదు.
ఇది నిజానికి రైతుపాలిట వరప్రసాదం.
ఎమ్‌బిహెచ్-104—మహికోవారి నిశితమైన పరిశోధనా ఫలితం.
బిహె-104 మరియు బిహెచ్‌బి-14 రకాల్లో గూడా లభ్యమవుతుంది.

వ్యాఖ్యకరిల చిత్రనాలు అంటే
mahyco
మహారాష్ట్ర హైబ్రిడ్ సీడ్స్ కం. లిమిటెడ్, ప్లాట్ నం. బి-4, ఇండస్ట్రియల్ ఎస్టేట్, జాల్నా 431 203

TOM & BAY/MH-7748 TL

డిస్ట్రిబ్యూటర్లు (1) మెస్సర్స్ ఎరసాని తొట్టంరెడ్డి అండ్ సన్స్, గ్రెయిన్ మార్కెట్, వరంగల్లు-506002, ఫోన్ 536 (2) మెస్సర్స్ జి. వి. కృష్ణమూర్తి అండ్ కో, 7-బి, పి. వి. కె. నాయుడు కూరగాయల మార్కెట్, ట్రంకురోడ్డు గుంటూరు-522003 ఫోన్ 22148. (3) మెస్సర్స్ గొల్ల వెంకటనారాయణసెట్టి, 3/261. బైర్‌మల్ వీధి, నంద్యాల-518501 ఫోన్ 341. (4) మెస్సర్స్ నిడ్డుల ప్రభాకరరెడ్డి అండ్ కో, మహాత్మాగాంధీరోడ్డు, అదిలాబాదు-504001 ఫోన్ 222. (5) మెస్సర్ రామాహైబ్రిడ్ సీడ్స్ కార్పొరేషన్, గాంధీచౌక్ ఖమ్మం-507001 ఫోన్ 636. (6) మెస్సర్స్ సాయిబాబా ఏజెన్సీస్, 7-1-150 గౌషలారోడ్డు, నిజామాబాదు ఫోన్ 861.





Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-520010. Editor : Nanduri Ramamohanarao.